సంపుటం 18 సంచిక 104

రిజిస్టరు నెం. H 46 ప్రచురము 1921

# గోలకొండపత్రిక

19—4—1960 హైదరాబాదు మంగళవారం

సంపాదకుడు: ఎన్. నరోత్తమరెడ్డి ఎం. ఎ.

4 పేజీలు 7 నయాపైసలు

### హైదరాబాద్ నగరంలో భిక్షుక గృహం

హైదరాబాద్, ఏప్రిల్ 18: కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సహాయంతో హైదరాబాద్ నగరంలో భిక్షుక గృహాన్ని ఏర్పరచేందుకు హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ నేడు నిర్ణయించి నిధులు విడుదల చేసినది.

ఈ భిక్షుక గృహానికై అనావృత వ్యయం రు. 20 వేలు ఆవృత వ్యయం రు. 50 వేలు కావలెను. ఈ వ్యయంలో కార్పొరేషన్ వారు సగం రు. 10 వేలను రు. 12500 భరించగలరు.

### తుంగభద్ర నదీ జలాలపై వివాదం

కొత్తఢిల్లీ, ఏప్రిల్ 18: తుంగభద్ర నదీ జలాల గడ్డాల అలంపురం ఆయకట్టులకు సరఫరా చేసే విషయమై ఆంధ్ర మైసూర్ ప్రభుత్వాలకు ఏర్పడిన వివాదంలో కేంద్రం తన సుహృద్భావాన్ని వినియోగించుటకు సంసిద్ధతను తెలియజేసినదని కేంద్ర ఇరిగేషన్ ఉపమంత్రి యల్. హత్తి నేడు లోకసభలో తెలిపారు.

ఇరు ఈ రెండు ప్రభుత్వాలు కేంద్రాన్ని ఈ వివాదంలో సహాయాన్ని కోరలేదని పేర్కొన్నారు.

# ఏప్రిల్ 26న భూసంస్కరణల ప్రతిపాదనల పరిశీలన

ప్లానింగ్ మంత్రి శ్రీ పిడతల రంగారెడ్డి కేంద్ర సమాచారశాఖ కొత్త ఫీల్డు పల్లిసిటీ ఉత్సవానికి యిటీవల కర్నూలులో జ్యోతి వెలిగించి ప్రారంభోత్సవం చేసినప్పటి ఫొటో.

## పోచంపాడు ప్రాజెక్టును రెండవ ప్రణాళికలో చేర్చ అభ్యర్థన

### ఢిల్లీనుండివచ్చిన రాష్ట్ర ముఖ్యమంత్రి వివరణ

హైద్రాబాద్, ఏప్రిల్ 18

పోచంపాడు ప్రాజెక్టుగూర్చి బొంబాయి ప్రభుత్వానికిగల ఆక్షేపణ దూరంచేయబడినందున దీనిని రెండవప్రణాళికలోనే చేర్చవలసినదిగా ప్లానింగ్ కమీషన్‌ను రాష్ట్రప్రభుత్వం కోరుతున్నదని ఢిల్లీనుండి తిరిగివచ్చిన ముఖ్యమంత్రి శ్రీసంజీవయ్య నేడు తెలిపారు.

దేవనూరు ప్రాజెక్టుస్థానే పోచంపాడు ప్రాజెక్టుకు రెండవ ప్రణాళికలో అవకాశమివ్వవలసినదిగా కోరబడుతున్నందున ఇది ఏమేరకు దేవనూరు ప్రాజెక్టుఅవసరాల పూర్తిచేయగలరో తెలుపవలసినదిగా ప్లానింగ్‌కమీషన్ కోరినదనిముఖ్యమంత్రి అన్నారు.

ప్లానింగ్ కమిషన్ పోచంపాడు ప్రాజెక్టును రెండవప్రణాళికలో చేర్చే విషయమై ఇంకా అంగీకరించలేదని రాష్ట్ర ప్రభుత్వం ఇందుకు కృషి చేస్తున్నదని ముఖ్యమంత్రి శ్రీ సంజీవయ్య వివరించారు.

భూవసతి గరిష్ఠపరిమితి నిర్ణయాన్ని గూర్చి ఈనెల 26 న రాష్ట్రమంత్రిమండలి సమావేశమై ఈసందర్భంగా చేయబడిన సరికొత్త ప్రతిపాదనల పరిశీలింపగలదన్నారు. దక్షిణ రాష్ట్రాల మండలికి తీసుకోపోనవసరం లేకుండానేఅవసరాలనుబట్టి ఆదేశాలు జారీచేయగలరో తెలుపవలసినదిగా రాష్ట్రప్రభుత్వం కోరుతున్నదని ఢిల్లీనుండి తిరిగివచ్చిన ముఖ్యమంత్రి శ్రీసంజీవయ్య నేడు తెలిపారు.

నాయర్ ప్రాజెక్టు కంట్రోలుసమస్యను ఆంధ్ర మద్రాస్‌లు పరిష్కరించుకోవచ్చునన్నారు ముఖ్యమంత్రి.

భూ సంస్కరణలకు సంబంధించిన క్రొత్త ప్రతిపాదనల రాష్ట్ర లెజిస్లేచర్ కాంగ్రెస్ పార్టీ ఈవరకేపరిశీలించినది. ఆదాయాన్ని బట్టికాక ఎకరం ప్రాతిపదికగా భూవసతి నిర్ధారణకు ఈ ప్రతిపాదనలు ఉద్దేశిస్తున్నవి.

### దక్షిణ జపానులో బొగ్గుగని పనివారలతో ఘర్షణ

టోకియో, ఏప్రిల్ 18

దక్షిణ జపాన్‌లోని ఒమూటా కాలరీలో సమ్మెచేస్తున్న 2 వేల బొగ్గుగని పనివారలతో 15 వందల మంది పోలీసులు ఘర్షణ పడటంవల్ల 60 మంది బొగ్గుగని పనివారలకు 64గురుపోలీసులకు గాయాలు తగిలాయి.

### ఆడిటర్ జనరల్ కంట్రోలరు అధికారాలు

కొత్తఢిల్లీ, ఏప్రిల్ 18

ఇండియా ఆడిటర్ జనరల్ మరియు కంట్రోలర్ విధులకు అధికారాలను నిర్దేశించే బిల్లు ఒకటి ఆర్థిక మంత్రాలాంగంచే రూపొందింపబడుచున్నదని ఆర్థిక మంత్రి మొరార్జీ దేశాయి నేడు లోక సభలో తెలిపారు. ఈబిల్లు సిద్ధంకాగానే బిలయినంత త్వరలో సభలో ప్రతిపాదింపబడగలదని అన్నారు.

### గోవాకు వస్తువుల దొంగరవాణా

నిరోధించాలనే శ్రద్ధ పోర్చుగీసు అధికారులకు లేదని వివరణ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 18

భారత-గోవా సరిహద్దు ప్రాంతంలోని పరిస్థితి కొంత ఇబ్బందికరంగా ఉందనీ దొంగరవాణాకొనసాగుతున్నదనీ విదేశాంగ వ్యవహారాల ఉపమంత్రిణి శ్రీమతి లక్ష్మీమేనన్ నేడు లోకసభలో ఒక ప్రశ్నకు జవాబిస్తూ అన్నారు. సరిహద్దుగుండా వెళ్ళే ప్రయాణీకులను యిబ్బంది పెట్టడం పట్ల ప్రభుత్వం చాలఆందోళన చెందుతున్నదన్నారు.

పోర్చుగీసు అధికారులు దొంగరవాణాను ప్రోత్సహిస్తున్నారా అని ప్రశ్నించగా దొంగరవాణాను నిరోధించాలనే శ్రద్ధ వారికిలేదన్నారు.

గోవానుండి విలాసవస్తువులు ఇండియాకు, యిక్కడినుండి తిండిగింజలు గోవాకు తరలించబడుతున్నవన్నారు.

## భూసంస్కరణలకన్న మిన్న, భూదానోద్యమం

### 40 లక్షల ఎకరాల భూమి సేకరింపబడినందుకు గవర్నర్ శ్రీ సచార్ ప్రశంస

పోచంపల్లి, ఏప్రిల్ 18

సర్వోదయాదర్శాలను ప్రచారం చేయడానికి ప్రజల్లోకి వెళ్ళేముందు సర్వోదయ కార్యకర్తలు తమ ప్రవర్తనలద్వారా తామే ఆదర్శప్రాయాలుగా నిలవాలని నేడు రాష్ట్ర గవర్నర్ శ్రీ భీమసేన సచార్ యిక్కడ ఉద్బోధించారు.

కార్యకర్తల వ్యక్తిగత దృక్పథము, వారి కృషి విధానమూ ముఖ్యమైనవి. సరైన విశ్వాసంలేని వందలాది మందికన్న సర్వోదయ సిద్ధాంతం పట్ల నిర్దుష్ట విశ్వాసంగల కొద్దిమంది కార్యకర్తలే చాలు అని కూడా గవర్నర్ అన్నారు.

గవర్నర్ శ్రీ సచార్ పోచంపల్లికి యీ ఉదయం రాగానే సర్వోదయ నాయకుడు ప్రభాకర్జీ, నల్గొండ కలెక్టర్ శ్రీ శ్రావణకుమార్, ప్రథమ భూదాత శ్రీ వి. రామచంద్రారెడ్డి తదితర ప్రముఖులు స్వాగతమిచ్చారు. గవర్నర్ భూజయంతి సప్తాహం సందర్భంగా ఏర్పాటైన ప్రదర్శనను కూడా తిలకించారు.

తాను గవర్నరుగా కాక సర్వోదయ సిద్ధాంతాలను గట్టిగా నమ్ముతున్న వ్యక్తిగా పోచంపల్లి వచ్చానని శ్రీ సచార్ పేర్కొన్నారు. భూదానోద్యమ ఆవశ్యకతలో పోచంపల్లి క్షేత్రమైందనీ ఆ ఉద్యమాన్ని వేగవంతంగా నడపడంలో గ్రామస్థులపై గురుతరబాధ్యత ఉందనీ శ్రీ సచార్ అన్నారు. భూదానం శక్తిమంతమైన సిద్ధాంతం, హృదయపరివర్తనతెచ్చి సాంతభూములనుకొన్నింటినిదానంగా ఇప్పించగలశక్తి ఆసిద్ధాంతంలోఉంది. భూసంస్కరణలద్వారా 10 లక్షల ఎకరాలవరకే అదనపు భూమిలభిస్తుందని కొంటూన్న పరిస్థితుల్లో భూదానోద్యమంద్వారా 40 లక్షల ఎకరాలు దానంగా సేకరించబడడమే ఆసిద్ధాంత వైశిష్ట్యానికినిదర్శనం అని శ్రీసచార్ అన్నారు. సిద్ధాంతప్రచారకులు తమ తమ జీవితాల్లో ఆసిద్ధాంతాన్ని ఆచరించిచూపితేనే ప్రజలునమ్ముతారు. అందువల్ల కార్యకర్తల బాహుళ్యం కోసం కాకుండా కార్యకర్తలచిత్తశుద్ధి కోసం ఎక్కువశ్రద్ధచూపాలిఅనిఆయన కోరారు. సర్వోదయసిద్ధాంతానుయాయులుగా యీనాటి బాలురు, యువజనులు దేశానికై పనిచేసేందుకుతయారు చేయబడాలని ఆయనఅన్నారు. పోచంపల్లి యాత్రత్వసంధానికి ధ్రువతారకావాలన్నారు.

పంచాయత్‌రాజ్ సిద్ధాంతం వెనుక గల అభిప్రాయం సర్వోదయమే అని శ్రీ ప్రభాకర్జీ తెలిపారు. శ్రీ ఉమ్మెత్తల శేషవరావుకూడా ప్రసంగించారు.

శ్రీ సి. వి. చారి కృతజ్ఞతలర్పించారు.

#### పోచంపల్లిలో మద్య నిషేధ దినం

భూజయంతి సప్తాహం సందర్భంగా పోచంపల్లిలో 16 వ తేదీన మద్య నిషేధ దినము జరుపబడినది. ఆంధ్రప్రదేశ్ శాసన సభాపతి శ్రీ అయ్యదేవరకాళేశ్వరరావు కార్యక్రమాన్ని ప్రారంభించారు. గాంధీజీ స్వరాజ్య సంపాదనకు అహింసా మార్గములో మహత్తర శక్తిని ప్రదర్శించినారు. వారు చెప్పిపోయిన నిర్మాణ కార్యక్రమాలలో మద్యనిషేధము, ఖద్దరు, హరిజనసేవ ముఖ్యమైనవి. మద్యనిషేధము నైతిక విలువలవల్ల పెంపొందించేది. స్త్రీశక్తివల్ల ఇది సాధింపబడుతుంది అని శ్రీ కాళేశ్వరరావు అన్నారు. ఆంధ్రజిల్లాలలో మద్యనిషేధము పదేపదే ఉల్లంఘింపబడుతు అవిసీతి పెరిగినందునే తలుపుల నుములో మద్యనిషేధము ప్రమాణ పట్టుటకు జాగు జరుగుతున్న తరి పిలిపోడు ఆర్థిక బ్రందిరూడ అవసరమనీ ఆయన తెలిపారు. గ్రామాలు సంఘటిత పడితేనే మద్యనిషేధము అమలుకు వస్తుందని, సర్వోదయ కార్యకర్తలు గ్రామాలకు వెళ్ళి ఈ దృష్టితో పనిచేస్తూ ప్రభుత్వానికి తగు సహకారివ్వటం అవసరమన్నారు. కార్యకర్తలతో ముచ్చటిస్తూ ఒక పోచంపల్లిలో మద్యనిషేధం ఉండటం చాలదన్నారు. (ఈ సమావేశమునకు అధ్యక్షత వహించిన శ్రీ ఉమ్మెత్తల శేషవరావు మాట్లాడుతూ మహాత్ముడు సూచించిన కార్యక్రమాలలో మద్యనిషేధము అగ్రస్థానికి చెందినదని ప్రజలు సంఘటిత పడి నిర్మాణశక్తిని సంపాదించుకుంటేనే ఈదురాచారము అంతరించగలదని కాంగ్రెసుప్రభుత్వాలు మాత్రము త్రాగుడు క్రింద ఆదాయాన్ని సంపాదించే లోభత్వానికి పోరాడన్నారు. ఆంధ్ర జిల్లాలలో మద్యనిషేధమువల్ల ఎంతటి అవినీతి పెచ్చిందని చెప్పుకున్నప్పటికీ బీదప్రజానీకములో స్తోమతమద్యనిషేధమువల్లనే పెరిగిందనీ వెనుకబడిన తెలంగాణములో మద్యనిషేధము ప్రవేశపెట్టుటలో ఆలస్యముజరుగరాదనీఆయనకోరారు-పరిస్థితులనన్నింటిని పునః పరిశీలించి జరుగుచున్న లోపాలను సవరించుటకు శక్తివంచనలేకుండా ప్రయత్నముచేయడంఅవసరమన్నారు. సభకు వివిధగ్రామాలనుండి సుమారు ఆరు,ఏడు వేలమంది ప్రజలువచ్చినారు.

## కేంద్ర వ్యాయామ విద్యా వినోద కార్యక్రమాలు

### సలహా మండలి సిఫార్సులు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 18

కేంద్ర వ్యాయామ విద్యా వినోద కార్యక్రమాల సలహా మండలి 10వ సమావేశం ఇక్కడ మండలి అధ్యక్షులు సంయుక్త కార్యదర్శి శ్రీ పి. ఎస్. కిర్పాల్ అధ్యక్షతను జరిగింది.

యోగాసనాలవల్ల కలిగే సత్ఫలితాలను మరింపు చేయడానికి, యోగాభ్యాస సంస్థల అభివృద్ధికి మార్గాలను సూచించేందుకూ. ఆరోగ్య మంత్రిత్వశాఖతో సంప్రతించి, విద్యామంత్రిత్వశాఖ ఒక కమిటీని నియమించాలని మండలి సిఫార్సు చేసింది.

దేశంలో శరీర పాటవాన్ని పెంచడానికి ఈ ఏడు ఫిబ్రవరి, మార్చిలో దేశవ్యాప్తంగా సాగించిన జాతీయ శరీర పాటవాభివృద్ధి ఉద్యమం ఫలితాలను మండలి సమీక్షించింది. వచ్చే సంవత్సరంలో ఈ ఉద్యమాన్ని మరింత విస్తృతంగా తీవ్రతరంగా సాగించాలని ముండలి గుర్తించి చెప్పింది. ఈ ఉద్యమంలో అమలు జరుపబడుతున్న పరీక్షలు ఎంతవరకు కట్టుదిట్టమైనవో ప్రామాణికమైనవో వ్యాయామ కళాశాలలు సమీక్షించాలనీ, ఈ విషయమై కళాశాలలు సమర్పించే నివేదికలను మండలి తాలూకు ఒక కమిటీ పరిశీలించి, అవసరమైతే మార్పులు సూచించాలనీ, మండలి సిఫార్సు చేసింది.

ప్రభుత్వ వ్యయాన్ని తగ్గించడానికి వీలుగా ఈ పరీక్షల నిర్వహణలో స్వచ్ఛంద సహకారాన్ని వీలైనంత వరకు సమీకరించడం జరుగుతుంది.

వ్యాయామ విద్య వినోద కార్యకలాపాలను గురించి జరిగే ముఖ్యమైన అంతర్జాతీయ సమావేశాలకు భారత ప్రతినిధులను పంపాలని శ్రీ పి. ఎమ్. జోసెఫ్ చేసిన ప్రతిపాదనను ఆమోదించనగునని మండలి సిఫార్సు చేసింది

హాస్టలు నిర్మాణం నిమిత్తం లోన వాలాలోని కె. ఎస్. ఎమ్. వై. ఎమ్. సమితికి రూ. 84,000 అఖిల భారత వైద్యశాస్త్ర సంస్థతో సంప్రతించి సామగ్రి కొనుగోలుచేసే నిమిత్తం రు. 40,000 విరాళంగా మంజూరు చేయాలని సభ్యులు సిఫార్సు చేశారు. ప్రయోగాత్మకంగా పనిచేసి ఏ వినోద కార్యకలాపాలు ఉత్కృష్టమైనవో నిర్ణయించడానికి 2 నమూనా ప్రాజెక్టులను ప్రారంభించాలని మండలి సూచించింది.

ఆర్థికసహాయంకోసం వ్యాయామ విద్యా. విదోదకార్యకలాపాలజాతీయ సంస్థ పెట్టుకొన్న దరఖాస్తును పరిశీలించి. ఈసంస్థ స్వదేశీక్రీడలు వినోద కార్యకలాపాలలో మాత్రమే యిక ముందు ప్రమేయం పెట్టుకోవాలని సూచించడంజరిగింది.

నాగపూర్‌లో భూమినిసేకరించి, ప్రధానకార్యాలయాన్ని నిర్మించుకునే నిమిత్తం ఈసంస్థకు రూ. 40,000అవసరంకాని విరాళం ఇవ్వాలని మండలి సిఫార్సుచేసింది.

ఇద్దరు కార్యదర్శులకు జీతాలు ఇవ్వడానికి వీలుగా ప్రభుత్వం ఈసంస్థకు ఆవృత్తంలయే విరాళంకూడా ఇవ్వాలని మండలిసూచించింది.

## భారత ఉత్తర సరిహద్దు పటం

### శ్రీనెహ్రూచే సంప్రదింపుల సందర్భంగావిడుదల

కొత్తఢిల్లీ, ఏప్రిల్ 18

ప్రధాని నెహ్రూ చైనా ప్రధాని చౌ ఎన్ లై సంప్రదింపులు ప్రారంభం కానున్న తరుణంలో విదేశాంగ వ్యవహారాల మంత్రాగం భారత ఉత్తర సరిహద్దును తెలిపే నికరమైన పటాన్ని ప్రచురణకు విడుదల చేసింది.

సర్వే ఆఫ్ ఇండియా సిద్ధంచేసిన ఈ పటం 2500 మైళ్ళుపొడవు సరిహద్దును భౌగోళిక ప్రాతిపదికపై నదుల ఆధారంగా తీసుకొని నిర్ధారిస్తుది. సిమ్లా సదస్సు ఇతర ఒప్పందాలు మరియు చారిత్రక ఆధారాలతోనే ఈసరిహద్దు నిర్ణయింపబడినట్టిదని భారతప్రభుత్వపు వాదనయొక్క నిజస్థితిని ప్రజలకు ఎరుకపరచే ఉద్దేశంతో ఈపటం ప్రచురణకు విడుదల చేయబడినది.

విదేశాంగ వ్యవహారాలమంత్రాంగ నిపుణులు ఈసరిహద్దువివానికిదాసంబంధించిన అన్నిఅంశాలపరిశీలించి చైనా వాదనలకుతగు పాతుబద్ధమైన సమాధానాన్ని ఇవ్వడానికి అవసరమగు ఆధారాలను సమాచారాన్ని సేకరించుకొని సిద్ధంగాఉన్నారు.

ఉభయ దేశాల ప్రధానులు సమావేశ మవుతున్నా ఉభయ దేశాల వాదనలలో ఒక సమన్వయత అంగీకారానికి రాదగ్గది గోచరించడం లేదు. చైనా ఉభయదేశాల సరిహద్దు ఎప్పుడూ నిర్ణయింపబడలేదని అంటున్నది. ఈ సరిహద్దు ఏనాడో నిర్ణయింపబడినదని తగు చారిత్రక ఆధారాలు సాంప్రదాయాలు కలవని భారత ప్రభుత్వం వాదిస్తున్నది. ఈ వివాదం శాంతియుతంగా పరిష్కృతమవడానికి ఏమైనా అవకాశాలున్నాయో లేదో పరిశీలించడానికి ఈ సమావేశం ప్రధానంగా ఉద్దేశింపబడినది.

ఆంధ్రప్రదేశ్ గవర్నర్ శ్రీ భీంసేన్ సచార్ సికింద్రాబాద్‌లోని రైల్వే వారోత్సవాల సందర్భంగా జరిగిన సభలో ఏప్రిల్ 16న ప్రసంగిస్తున్నప్పటి చిత్రం.

## 1959 లో 156 బిల్లులకు రాష్ట్రపతి ఆమోదం

### వీటిలో భూమి సంస్కరణ బిల్లులే అధికం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 18

నిరుడు రాష్ట్రపతి ఆమోదంపొందిన 153 రాష్ట్రప్రభుత్వబిల్లులలో ఇంచుమించు మూడోవంతుభూమి, వ్యవసాయం, పాలనవిధానం సంస్కరణలకు సంబంధించినవి

27 బిల్లులవిద్యాబోధనాశాఖలకు తొలగించడం, అడవులసంరక్షణ, భూమిని సాగుకు లాయకీనేయడం, కమతాలు చెలుకుబాటు పిలిపోకుండా అరికట్టడం యీఅంశాలకు సంబంధించిన చాతశాసనాలను మెరుగుపరచడంగాని లేదా కొత్తవాటిని ప్రవేశపెట్టడంగానిజరిగింది 13బిల్లులలో కౌలుదార్లకు రక్షణ కల్పించడం, భూమిపై అధికారాన్ని నిర్ణయించడం, కౌలుదారుభూమిని అభివృద్ధిపరచడానికి నిర్వహించిన కార్యకలాపాలకుగాను అతనికి నష్టపరిహారం ఇవ్వడం మొదలైనవాటిసంబంధించిన ఏర్పాట్లుఉన్నాయి. మరో 11 బిల్లులు భూమిసేకరణకుసంబంధించినవి.

ఈరకం బిల్లులలో ఎక్కువభాగం బొంబాయిప్రభుత్వం ప్రవేశపెట్టింది. పంజాబు 6బిల్లులని, మధ్యప్రదేశ్ రాజస్థాన్‌లు చెరి ఆరింటిని ప్రవేశపెట్టాయి. ఆంధ్రప్రదేశ్ 5బిల్లులను, మద్రాసు 4బిల్లులను, కేరళ 3బిల్లులను ఆమోదించింది బీహార్, కేరళ, మైసూరు, పశ్చిమబెంగాలు రెండేసిబిల్లులను, ఉత్తరప్రదేశ్ ఒకబిల్లును పంపాయి

రాష్ట్రపతి ఆమోదార్థం పంపబడిన ఇతరబిల్లులు భవనాల అద్దెకంట్రోలు, పంచాయతీలు,అమ్మకపుపన్ను, మునిసిపాలిటీలు, అత్యవసరవస్తువుల కంట్రోలుకు సంబంధించినవి.

156 బిల్లులలో 34బిల్లులు బొంబాయి నుంచి, 18 రాజస్థాన్‌నుంచి, 14 మధ్యప్రదేశ్‌నుంచి వచ్చాయి. కాగా, పంజాబు13బిల్లులు, ఆంధ్రప్రదేశ్, బీహార్ రాష్ట్రాలు చెరి 12బిల్లులు పంపాయి.

ఇతర రాష్ట్రాలుపంపిన బిల్లులసంఖ్య మద్రాసు 11, కేరళ 10, మైసూరు, పశ్చిమబెంగాలు 9బి, ఉత్తరప్రదేశ్ 7 ఒరిస్సా 4, అస్సాం 3

### పుసాన్‌లో రీ వ్యతిరేక ప్రదర్శనలు

సియోల్, ఏప్రిల్ 18

పుసాన్‌లో నేటిఉదయం 11వందల మంది విద్యార్థులు ప్రదర్శనల చేయగా వారినినిరోధించ పోలీసులు ఫైర్ మెన్లు ప్రయత్నించారు. ఈఘర్షణలో ఒకరు తీవ్రంగా గాయపడినారు, పలువురికి గాయాలు తగిలాయి.

### రాజ్య సభకు కె. సంతానం ఎన్నిక

మద్రాస్, ఏప్రిల్ 18

మైనార్టీ కమిషన్ మాజీ చైర్‌మెన్ కె. సంతానం రాజ్యసభకు నేడు పోటీలేకుండా ఎన్నికయినాడు. ఈతనికి ప్రత్యర్థిగా నిలచిన వి. ఎస్. భాష్యం తన అభ్యర్థిత్వాన్ని ఉపసంహరించుకొన్నారు.

### రైల్వేలపై ఆడిట్ నివేదిక

వివిధ లోపాలవల్ల రు. 56.59 లక్షలు నష్టం వచ్చినట్లు వెల్లడి

కొత్తఢిల్లీ, ఏప్రిల్ 18

లోక్‌సభకు నేడు అందజేయబడిన 1960 సంవత్సరపు రైల్వే ఆడిట్ రిపోర్టులో రైల్వేపరిపాలనలో కొన్ని అవకతవకలవల్ల రు. 56.59 లక్షలు నష్టంవచ్చినట్లు చూపుతున్నవి ఈరిపోర్టులో ఇట్టి 62087 కేసులు ఉదహరింపబడినవి.

### చారిత్రకమయిన రాచకొండగ్రామం

నల్లగొండ, ఏప్రిల్ 18

నారాయణపురంపంచాయత్‌సమితిలోని రాచకొండగ్రామంలో సహకార హౌసింగ్ కాలనీ ఏర్పరచబడినది. దీనిలో 40 ఇండ్లు ఉంటాయి. వీనిలో 20 అంబాడీలవి. 10 హరిజనులవి. 10 ఇతరులవి ఉంటాయి. రాచకొండను 14వ శతాబ్దంలో సర్వజ్ఞసింగ భూపాలుడు పాలించాడు. ఇక్కడ చారిత్రకమైన కోట కలదు.

### జూనులో పశ్చిమర్షిలో రాష్ట్రపతిమకాం

భోపాల్, ఏప్రిల్ 18

మధ్యప్రదేశ్ వేసవి రాజధానిఅగు పశ్చిమర్షిలో రాష్ట్రపతి డా॥ రాజేంద్రప్రసాద్ ఈసంవత్సరం జూన్‌లో పక్షంరోజులు గడుపగలరు.

## రైల్వే కంట్రాక్టర్లకు అదనముగా చెల్లింపు

### కేసు దర్యాప్తుకై ప్రత్యేక పోలీసు సంస్థకు నివేదించబడినట్లు రైల్వే మంత్రి వివరణ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 18

రైల్వే మంత్రి శ్రీ జగజ్జీవన్‌రాం నేడు లోక సభలో ఒక ప్రశ్నకు జవాబిస్తూ పశ్చిమ రైల్వేలో నేలను చదునుచేసే పనిలో కంట్రాక్టర్లకు అదనముగా డబ్బు చెల్లించిన కేసు ప్రత్యేక పోలీసుసంస్థ దర్యాప్తుకు నివేదించబడినదన్నారు.

ప్రత్యేక పోలీసు శాఖ తన నివేదికను సమర్పించేవరకూ ఎంత మొత్తం ఎక్కువగా చెల్లించినదీ, రైల్వే ఉద్యోగులలో ఎవరు యీకేసులో చిక్కుకొన్నదీ చెప్పడం మంచిదికాదని మంత్రి అన్నారు.

అంతకుముందు ఉపమంత్రి శ్రీ పానవాజ్‌ఖాన్ శ్రీ బెనర్జీ ప్రశ్నకు జవాబిస్తూ గోద్రా- రాట్లంలైనును డబుల్ చేయడాని కిచ్చిన కంట్రాక్టులలో ఎక్కువ మొత్తాన్ని కంట్రాక్టర్లకివ్వడం బయటపడిందన్నారు. అదనముగాచెల్లించినమొత్తం 20 లక్షల వరకూ ఉన్నమాట నిజమేనాఅని శ్రీ బెనర్జీ అడిగారు.

### బోటు మునుకవల్ల 22 మంది మృతి

కరాచి, ఏప్రిల్ 18

పశ్చిమపాకిస్తాన్‌లోని నౌషెరాలో కాబుల్ సింధునదుల సంగమంవద్ద ఒక బోటు తల్లక్రిందులయి దానిలో గల 22మందిస్త్రీలు,పిల్లలుమునిగిపోయారు

VIOLA

పరిమళ ద్రవ్యములు

పుడ్ కలర్స్

ఫ్రూట్ క్రష్‌లు

సిరప్స్

మరియు

శుద్ధవాసన మిశ్రమములు:

మోడి అండ్ కం.

265, ప్రిన్సెస్ వీధి, బాంబె-2

అమ్మకమునకు సిద్ధముగా నున్నది

హైదరాబాద్ షాప్స్‌ఆక్టును అనుసరించిన ఆంధ్ర ప్రదేశ్ షాప్స్ అండ్ ఎస్టాబ్లిష్‌మెంట్సు ఆక్టు:

వెల: రూ. 2-60 N. P.

పబ్లిషర్స్: లేబర్ లా పబ్లికేషన్స్

టెలిగ్రాఫ్ ఆఫీసు ఎదుట, 872, సుల్తాన్‌బజార్, హైద్రాబాద్.

## దక్షిణాఫ్రికా నుండి యు. ఎన్. రాయబారిని రప్పించుకొనాలి

వాషింగ్టన్, ఏప్రిల్ 18

ఎలినార్ రూజ్వెల్టు మరో 70మంది ప్రముఖ అమెరికను యు. ఎన్. సెక్రెటరీ క్రిస్టియన్ హెర్టర్‌కు వ్రాసిన లేఖలో దక్షిణాఫ్రికాలోని యు. ఎన్. రాయబారిని తిరిగి పిలిపించుకోవాలని ఆ దేశం నుండి బంగారాన్ని కొనరాదని కోరారు.

దక్షిణాఫ్రికా ప్రభుత్వం అనుసరిస్తున్న జాతి విద్వేష విధానానికి అడ్డేసినగా ఇట్టి చర్యకు పూనుకోవాలని వీరు పేర్కొన్నారు.

## ఖమ్మంలో ఆఫీసు ఫైళ్ల చోరీ

రద్దీ కాగితంగా రెండున్నర మణుగులవరకూ అమ్ముకం

ఖమ్మం, ఏప్రిల్ 18

ఖమ్మం జిల్లాకు చెందిన ఇండస్ట్రీస్ అండ్ కామర్స్‌శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ కార్యాలయానికి సంబంధించిన కొన్ని ఫైల్స్ సర్వే రిపోర్టు ఫారాలు సుమారు రెండున్నర మణుగులబరువు గల వాటిని గత వారం కార్యాలయం నుండి దొంగిలించి చిత్తు కాగితాల క్రింద అమ్మినట్లు తెలియవచ్చింది. ఈ కాగితాలు స్థానిక ముగ్గురు వర్తకుల నుండి, కార్యాలయ సిబ్బందీ వెదికి పట్టుకొన్నారు. ఫైళ్ళలో ఇంకా కొన్ని సర్వే కాగితాలు దొరకలేదు. వాటి కోసం కూడా దర్యాప్తు సాగిస్తూన్నారు. (స్వ.వి)

## చైనా దురాక్రమణ దారుతో మెతకదనం పనికిరాదు

నెహ్రూ ఇంటిముందు జనసంఘ ప్రదర్శనలు

కొత్తఢిల్లీ, ఏప్రిల్ 17

చైనా దురాక్రమణదారుతో వ్యవహరించడంలో మెతకదనాన్ని కనబరచరాదని ప్రధానినెహ్రూ నివాసగృహం ముందు జనసంఘం నేలకొంది వాలంటీరు సామభూతిపరులు ఒక గంటసేపు ప్రదర్శనల జరిపారు. భారత భూభాగాన్ని వదలుకోరాదు. లడక్‌లోఅనుమతుల లేనివ భారత పోలీస్‌ల విస్మరించాడు అని వ్రాయబడిన ప్లా కార్డుల వీరు ధరించారు. జనసంఘ అధ్యక్షులు పీతాంబరదాస్ నాయకత్వానఒకప్రతినిధివర్గం నెహ్రూను కలసి ఒక మెమొరాండాన్ని అందించినది.

## ప్రాగాటూల్స్ ఎంప్లాయీస్ యూనియన్

హైదరాబాదు, ఏప్రిల్ 18

రెండు సంవత్సరాల క్రితం మేనేజిమెంట్‌తో చేసుకొన్న ఒప్పందాన్ని రద్దు చేయ ప్రాగాటూల్స్ ఎంప్లాయీస్ యూనియన్ జనరల్ బాడీ మీటింగ్‌లో నిర్ణయించబడినది.


**పోయిన యౌవనము**

మరియు ఆరోగ్యమును సంపాదించి మళ్ళీ తమ జీవితానందమును యోగ్యతను సంపాదించుకొనుటకు నేడే సుప్రసిద్ధ డాక్టరు చౌహాన్ గారితో వెంటనే సంప్రదించండి. డాక్టర్ గారు తమ 40 సంవత్సరాల దివ్యానుభవముతో నిరాశచెందిన వేలకొలది యువకులకు జీవించడానికి ఇచ్చును,ఉత్సాహాన్ని కలుగజేశారు. ఈ సువర్ణావకాశమువల్ల లాభముపొందండి. స్త్రీ పురుషులకు ఉన్న గుప్త వ్యాధులను గూడా నమ్మకంగా బాగుచేశారు.

సంప్రదింపులకు సమయాలు: ఉ॥ 8 గం॥ నుంచి రాత్రి 8 వరకు

కుల్దీప్ మెడికల్ హాల్, నాంపల్లిచమన్, పబ్లిక్ గార్డెన్ రోడ్ హైద్రాబాదు



లేట్, నవాబ్ సాలార్ జంగ్ బహదూర్ సేకరించిన నగల

3 రోజుల వేలం అమ్మకము

రిజర్వ్, ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ఉత్తరువు ప్రకారము లేట్ నవాబ్ [illegible] సిటిప్యాలెస్‌లో ఏప్రిల్ 23, 24, 25 తేదీలలో వేలం [illegible] బడును. 4 రోజుల ముందుగా [illegible] అమ్మకము [illegible]

[illegible] మూసా & సన్స్, [illegible] గవర్నమెంట్ & పబ్లిక్ అక్షన్స్, [illegible] నం: (5111)


కార్యక్షయ సం॥ చైత్ర బ॥ నవమి రా॥ 3-53 ప్రా॥ వ॥ రా॥ 6-34 ఉ॥ వ॥ 1-50 మొ॥ 8-7 వరకు తి॥ వ॥ 5-48 నుం॥ (శాలివాహన శకము: 80-1-1882) 1960 ఏప్రిల్ 19 మంగళవారము

> "హీనప్రజ్ఞు డకార్యము లైనవి సేసి తుదిమనుచు నతుల ప్రజ్ఞా సానుమదా రూఢుడు పగ నూనడుదురితమనువజాతి కోడక యునికిన్".
>
> -భారతము (గాంతి)


# గోలకొండపత్రిక

ఫోన్. నెం. 3280

1960 ఏప్రిల్ 19

మంగళవారము


## దక్షిణ మండల కౌన్సిలు సమావేశము

ఈవారము క్రొత్త ఢిల్లీలో దక్షిణమండల కౌన్సిల్ సమావేశము జరిగినది. ఈ కౌన్సిలులో ఆంధ్ర, మద్రాసు, కేరళ రాష్ట్రాలు చేరియున్నవి. ఇప్పటి వరకు ప్రతి పర్యాయము మైసూరు రాష్ట్రము ప్రత్యేక ఆహ్వానముమీద యిందులో పాల్గొనుచున్నది. ఇక ముందు నుండి మైసూరు రాష్ట్రమునకు గూడ ఇందులో పూర్తి సభ్యత్వము కలిగించవలెనని యీ సమావేశములో నిర్ణయింప బడినది. ఇది సముచితమైన నిర్ణయము. ఈ నిర్ణయానుసారము రాష్ట్రపునర్విభజన చట్టము సవరింపబడి త్వరలోనే మైసూరు రాష్ట్రము దక్షిణమండలములో సభ్యత్వము పొందనుండుట సంతోషకరమైన సంగతి.

ఈ సమావేశములో భారత ప్రభుత్వ హోంశాఖా మంత్రి శ్రీ గోవిందవల్లభ పంత్‌గారు (యీ కౌన్సిల్‌కు అధ్యక్షులు) ప్రసంగించుచు తెలిపిన సంగతులు గమనించదగి దగియున్నవి. దేశ అవసరాల దృష్ట్యా పరిపాలనా యంత్రమును సంస్కరించి, సమర్థవంతము గావించవలసిన ఆవశ్యకతను గూర్చి శ్రీ గోవిందవల్లభ పంత్‌గారు చేసిన ఉద్ఘాటన దక్షిణరాష్ట్రాల మండలమేగాక దేశములోని అన్నిరాష్ట్రాలు ప్రత్యేకముగా గమనించవలసి యుండును. స్వతంత్ర దేశముయొక్క అవసరాలను, పంచవర్ష ప్రణాళికల ద్వారా అభివృద్ధి పథములో ముందడుగు వేయుచున్న దేశముయొక్క ప్రయోజనాలను, సమస్యలను దృష్టిలో నుంచుకొని, అందుకు అనుగుణముగా మన పరిపాలనా యంత్రమును సమర్థవంతము గావించవలసిన ఆవశ్యకత ప్రభుత్వ కార్యాలయాలతో వ్యవహరించుటలో యేకొంచెము అనుభవము గలవారికైనను బాగుగా తెలిసియే యున్నది.

దక్షిణరాష్ట్రాల ఆహార పరిస్థితినిగూర్చి శ్రీ గోవింద వల్లభ పంత్‌గారు ప్రస్తావించి, యితర ప్రదేశాలకన్న యీ ప్రాంతపు పరిస్థితి మెరుగుగా నున్నదని తెలిపినారు; దక్షిణములో వరదల నష్టము యితర ప్రాంతాలతో పోల్చినప్పుడు తక్కువగా నున్నదనిగూడ వారు వెల్లడి చేసినారు. ఉత్పత్తిని దక్షిణ మండలములో ఆహారోత్పత్తిని పెంచవలసిన ఆవశ్యకత కూడ ఎంతయో కలదని నిస్సందేహముగా చెప్పవచ్చును. ఈ విషయమై ప్రత్యేకశ్రద్ధను తీసికొనవలసియుండును. ఇందువలన సమస్త భారతదేశానికి ప్రయోజనము కలుగగలదు. ఆంధ్రప్రదేశ్‌లో గోదావరి వరదల వలన ప్రతిసంవత్సరము కలుగుచున్న నష్టము అందరికినిబాగుగా తెలియుయేయున్నది. ఈ వరదల నివారణకు ప్రత్యేక శ్రద్ధను తీసికొనవలసి యుండును. మూడవ పంచవర్షప్రణాళిక పూర్తియగువరకు విదేశాలనుండి ఆహార ధాన్యాలను దిగుమతి చేసికొను పరిస్థితి నివారింపబడవలెనని హోంమంత్రిగారు చేసిన హెచ్చరికకు ప్రత్యేక ప్రాధాన్యము కలదు. ఇందుకొరకు తగుచర్యలు దీసికొనుట మిక్కిలి అవసరము. దక్షిణ మండలానికి ధాన్యాగారమైన ఆంధ్రప్రదేశ్‌లో ఆహార ధాన్యాలను ఉత్పత్తిని పెంచుటకు ప్రత్యేక సౌకర్యాలను యితోధికముగా కల్పించవలసి యుండును.

అల్పసంఖ్యాక భాషావర్గాలకు తగు రక్షణలను వివిధ రాష్ట్రాలలో యీయవలసిన ఆవశ్యకతనుగూర్చికూడ యీ సందర్భమున హోంమంత్రిగారు ఉద్ఘాటించినారు' ఆంధ్ర ప్రదేశ్‌లో యీవిషయమై మంచి యేర్పాటులుజరుగుచున్నవి. కానికొన్ని రాష్ట్రాలలోవిశేషించి మద్రాసు రాష్ట్రములో తమిళేతర భాషా వర్గాలకు విద్యా సౌకర్యాలు తగురీతిగా లేవని తెలియుచున్నది. పంతుగారు చేసిన హెచ్చరికను గమనించి, అన్ని రాష్ట్రాలు, అల్పసంఖ్యాక భాషా వర్గాలకు, రాష్ట్రాల పునర్విభజన చట్టములో పేర్కొనిన ప్రకారము తగుసౌకర్యాలు కల్పించ గలవని ఆశించుచున్నాము. శ్రీపంతుగారు తమ ఉపన్యాసములో దక్షిణరాష్ట్రాలలోని పారిశ్రామికాభివృద్ధిని గూర్చి ప్రస్తావించుచు, నెవీలీ ప్రాజక్టుచేసిన అభివృద్ధి పట్ల సంతృప్తిని వెల్లడించినారు. కొచ్చిన్‌లో రేవు నిర్మాణము ప్రశస్తముగా జరుగగలదని తెలిపినారు; బెంగుళూరులో చేతిగడియారాల యంత్రాగారము; ఉదకమండలములో రాఫిలింయంత్రాగారము, మద్రాసు నగరములో శస్త్రచికిత్సకుసంబంధించిన పరికరాల ఉత్పత్తికర్మాగారము స్థాపితము కాగలవనియు, యింకను యితరపరిశ్రమలుగూడ దక్షిణ మండలములో స్థాపితముకాగలవనియు తెలిపినారు. ఈ వివరాలు మిక్కిలి సంతోషకరమై మన దేశములో జరుగుచున్న అభివృద్ధిని సూచించుచున్నవి.

ఈ సందర్భమున ఒక సంగతినిగూర్చి ప్రత్యేకముగా చెప్పవలసి యున్నది. పారిశ్రామిక రంగములో ఆంధ్రప్రదేశ్ వెనుకపడియున్నది; మన ప్రణాళికలలో యేర్పాటు చేయబడుచున్న పరిశ్రమలను గమనించినప్పుడు ఆంధ్రప్రదేశ్‌కు రావలసినంతగా లభించుటలేదు. అసంతృప్తి వ్యాప్తి యున్నది. దక్షిణ మండలములోని ఆంధ్ర ప్రదేశ్ ప్రతినిధులు, యీ విషయమై శ్రద్ధతో కృషిచేసి ఆంధ్రప్రదేశ్‌కు రావలసిన వంతును సంపాదించుటకు ప్రయత్నించగలరని ఆశించుచున్నాము. ఆంధ్ర ప్రదేశ్‌లోని పారిశ్రామికావకాశాలను గుర్తించి ఒక [illegible] గుర్తు చేయించు పథకము ప్రభుత్వ దృష్టిలో నున్నది. ఈ బ్లూప్రింట్ త్వరలో సిద్ధమై ఆంధ్రప్రదేశ్‌లోని అవకాశాలను మరియు అవసరాలను తెలియజేయుటకు ఉపయోగపడ గలదని ఆశించుచున్నాము.

అతిథిగావస్తున్న దురాక్రమణకర్త:

# చతుర్విధోపాయ కుశలుడైన రాజకీయనటుడు చౌ.ఎన్.లై

భారతదేశంతో సరిహద్దుల నిర్ధారణవిషయ కలిగిన అభిప్రాయ భేదాలను తొలగించుకోడానికి చర్చలు సాగించే ప్రధానోద్దేశంతో నేటి సాయంత్రము చైనా ప్రధాని శ్రీ చౌ ఎన్ లై న్యూఢిల్లీ చేరుతున్నారు. ఆయన భారతదేశానికి రావడం ఇది మూడవసారి. ఇండో-చైనా సమస్యపైన 1954లో జరిగిన జెనీవా సమావేశపు విరామ కాలంలో మొదటిసారిగా, 1956-57 లో హంగరీ తిరుగుబాటు తర్వాత రెండవసారిగా చౌ ఎన్ లై మనదేశం వచ్చారు. ఈసారి ఆయనరాక టిబెటు మతనాయకుడు దలైలామా శరణార్థిగా మనదేశంలో ఉండగా తటస్థిస్తున్నది

గత రెండు పర్యాయాలు, ఇచటికి వచ్చినపుడు చౌఎన్ లై ప్రదర్శించిన స్నేహ సద్భావాలను మనప్రభుత్వము ప్రజలునమ్మారు. ప్రపంచ రాజ్యతంత్రజ్ఞులలో అద్వితీయుడయిన చౌగతచరిత్ర తెలుసుకునేందుకు ఎవరూ శ్రద్ధవహించక అతని తీయని మాటలకు ముగ్ధులయ్యారు. కానీ ఈసారి ఈతని నటనను నమ్మడం కష్టమే,

1936 వరకు సర్వాధికారాలుగల చైనా కమ్యూనిస్టు పార్టీ పోలిట్ బ్యూరో సభ్యుడు శ్రీ చౌ ఎన్ లై సహచరులయిన శ్రీ చాంగ్‌క్యుటాన్, ఆయేడే పార్టీతో సంబంధాలు త్రెంచుకొన్న తర్వాత, 1954 ఏప్రిల్ 25న "న్యూయార్క్ టైమ్స్"లో వ్రాస్తూ చౌ ఎన్ లై రెండ్యా వ్యవహారాలలో ఎంతటి ఘటికుడో ప్రపంచంసరిగా అంచనా వేయడంలేదని హెచ్చరించాడు. శ్రీ చౌ సోమరితనమంటేగిట్టని క్రియాశీలుడని, యెంతటి క్లిష్టసమస్యలనైనా అతి సమర్థతతో సంపూర్ణమయిన ఆకళింపుతో పరిష్కరించ గలడని వ్రాశాడు. ప్రస్తుత ప్రపంచ సమస్యలు బాగా తెలిసినవాడని, అద్భుతమయిన విమర్శనాశక్తి గలవాడని, గొప్పధారణాశక్తి వశోపేతుడుగల ఆరోగ్యవంతమయిన దేహదార్ఢ్యం అందం కలిగి రాజకీయపు ఒత్తిడులు కలిగినప్పుడు అతి సమర్థత కనబరచగలడని కూడా శ్రీ చాంగ్ వ్రాశాడు. సమయానుకూలముగా కంటతడి పెట్టిగైనా, ఎదుటివారు భీతిల్లేట్లు కేకలుపెట్టి అయినా, అమాయకతను ఒలకబోసి అయినా తన ఉద్దేశాన్ని సాధించుకోగల నటుడని పరిస్థితుల కనుకూలముగ వాదించడమేకాక మారగలడని కూడా ఆయన వ్రాశాడు. తాను ఉద్దేశించిన దానికన్న యెక్కువ సంప్రదింపుల ద్వారా సాధించుకొనుటకు వీలుగా మొదట అమితమయిన కోర్కెలుకోరి ఆదిలో సంప్రదింపులకు సులభంగా సమాధానపడక, సిద్ధాంతాలపైనఅంగీకారం చూపినా అసలు విషయములో ఏమాత్రం ఎడమిచ్చి ఎరుగని దృఢసంకల్పుడని కూడ వ్రాశాడు.

శ్రీ చౌ మండారిన్ కుటుంబంలో పుట్టాడు. మంచూ రాజవంశీయులపరిపాలనలో ఇతనితాతఒకఉన్నతోద్యోగి 1918లో 15వయేట నాన్ కాయి మిడిల్‌స్కూల్ అనబడే పాశ్చాత్య సంప్రదాయంగల పాఠశాలలోచేరాడు తర్వాత టోక్యోలోని (జపాను) వాసెడా విశ్వవిద్యాలయంలో విద్య నభ్యసించాడు. "పారిశ్రామికవిద్యార్థి సంఘంలోచేరి 1920 నుండి 1922వరకు ఫ్రాన్స్‌లో లొస్గిగనులలో పనిచేస్తూ చదివాడు. ఇతర చైనావిద్యార్థులతో చేరి ఫ్రాన్స్‌లో కమ్యూనిస్టు యువజన సంఘం ఏర్పరచాడు. 1924లో యూరోపునుండి తిరిగివచ్చినతర్వాత కమ్యూనిస్టుపార్టీలో అధికారపూర్వకంగా చేరాడు. అతనినేర్పుకు ప్రఖ్యాతికి పరిగణనగా అతడు స్వదేశమునకు తిరిగిరాగానే క్వాంటుంగ్ ప్రాంతీయ కేంద్ర కార్యదర్శిగా నియమింపబడ్డాడు. ఈతడు ఉన్నతపదవులు నిర్వహించగల సమర్థుడని సోవియట్ సలహాదారులు గుర్తించి ఆరోజుల్లో వర్గముఖుడైన జనరల్ బ్లూషీర్‌కు కార్యదర్శిగా నియమించారు. వారే వాంపోవా మిలిటరీ అకాడెమీలో వర్గముఖస్థానమైన పొలిటికల్ డిపార్టుమెంటు డైరెక్టరుగాకూడా ఇతన్ని నియమించారు. ముసుపు చాంగ్-కై షేక్‌కూడా ఈ అకాడెమీ డైరెక్టరుగావుండే అధికారాన్ని సంపాదించుకొని అతర్వాత చైనాకు అధినేత కాగలిగాడు.

### విప్లవకారుల పార్టీ వ్యవస్థాపకుడు

ఇంతటి గురుతర భాధ్యతలుకూడా అతనికి చాలలేదాఅన్నట్టు ఆరోజుల్లో మొదటి జాతీయ విప్లవ సైన్యానికి చెందిన మొదటివిభాగంలో కమ్యూనిస్టుపార్టీ ప్రతినిధిగాను, రాజకీయ సంస్థ అధిపతిగాను కూడా చౌఎన్‌లై పనిచేశాడు. పాంఘుయి లో తిరుగుబాటు దళాలను, కార్మికులతో కూడిన సహాయ సైన్యాలను నిర్ధారచనిచేసి ఈతడే.1927మార్చిలోచాంగ్ కై షేక్ దాడిచేసినప్పుడేఈదళాలే పాంఘుయిని వశపరుచుకొన్నవి. ఈ చర్యే కోమింటాంగ్‌కు కమ్యూనిస్టుపార్టీకి ప్రత్యక్ష పరిణామఘటనలకునాందియైనది. కోమింటాంగ్ సైన్యంచేత శ్రీ చౌ బంధితుడయినా వెంటనే విముక్తి పొంద గలిగాడు.

చాంగ్ కై షేక్ సరకాలలోని కమ్యూనిస్టు పార్టీలపైన తీసుకొన్న నిర్బంధచర్య కారణంగా ఆ పార్టీలో చీలికలేర్పడ్డవి. ప్యారిస్‌లో శ్రీ చౌ సహాధ్యాయియైన శ్రీ లిలిసన్ ఆగస్టు 1927లో కమ్యూనిస్టు పార్టీకి అధినేత అయినాడు. మాస్ సేటుంగ్ విప్లవ రంగాన్ని గ్రామ ప్రాంతాలకు మార్చడాన్ని లిలిసన్ వ్యతిరేకించాడు. 1928-29లో మాస్కోకు వెళ్ళివచ్చిన చౌఎన్‌లై మరియు లియుషౌచీలు లిలిసన్‌ను బలపరచారు. పార్టీ కార్యదర్శిపదవి తర్వాత అతి ప్రధానమైన సంస్థానిర్మాణ విభాగానికి శ్రీ చౌ అధ్యక్షుడైనాడు.

చాంగ్ షా పైన జరిగిన రెండవ దాడి వైఫల్యంతర్వాత లిలిసన్ పలుకుబడి సన్నగిల్లింది. కోమింటర్న్ (అంతర్జాతీయ కమ్యూనిస్టుపార్టీ వ్యవస్థ) ప్రతినిధియైన మిఫ్ సహాయంగల "రష్యన్ వర్గానికి అధినేతయైన వాంగ్ మింగ్ ఖండనకు లిలిసన్ చర్యలు గురైనవి.

లిలిసన్‌కు గ్రహణం పట్టినదికాని చౌఎన్‌లై తప్పుకోగలిగాడు. అప్పటి నుండి 1945 లో రష్యన్ సేనలతో పాటు మంచూరియాకు తిరగివచ్చేవరకు లిలిసన్ రష్యాలోనే ఉండిపోయాడు.

వాంగ్ మింగ్ చాలాకాలం తన పదవిని కాపాడుకోలేకపోయాడు. మావో వర్గానికి పార్టీలో పలుకుబడి పెరిగినది.

మళ్ళీ చౌఎన్‌లై పోలిట్ బ్యూరోకు మార్చాడు సోవియట్ సైనికవ్యవహారాల సంఘానికి అధ్యక్షుడైనాడు శ్రీ చౌ. కొద్ది కాలంలోనే మావో నేతృత్వంక్రింద గల పోలిట్‌బ్యూరోకు ఉపాధ్యక్షుడైనాడు. 1935 నుండి తిరుగుబాటుదారులు ప్రత్యామ్నాయంగా ఏర్పరచిన ప్రభుత్వంలో విదేశాంగ మంత్రి అయినాడు.

1931 నుండి 1936 వరకు శ్రీ చౌ వివిధరూపాల్లో కార్యభారాన్ని వహించాడు. డిసెంబర్ 1936 లో జరిగిన సియన్ సంఘటన తర్వాతే చౌను రాజతంత్రజ్ఞుడుగా తన ప్రతిభను ప్రదర్శించే అవకాశం చౌఎన్‌లైకిచిక్కింది. మార్షల్ చాంగ్ హ్యూహిలాంగ్ మనుష్యులచేత మార్షల్ చాంగ్‌కై షేక్ పట్టుబడినప్పుడు ఈ అవకాశాన్ని ఆధారంగా తీసికొని, జపానుకు వ్యతిరేకంగా పోరాడుటకు కమ్యూనిస్టులతో కలిసి సంయుక్త సమాఖ్యను యేర్పరచునటులు చౌ ఎన్ లై యే చాంగ్ కై షేక్‌ను ఒప్పించాడు. ఈ సంయుక్త సమాఖ్య నిర్మాత చౌ ఎన్ లైయే అని తర్వాత 1937 లో జాతీయవాదులు అంగీకరించారు

యుద్ధకాలంలో ఇతడు నాన్‌కింగ్, చంకింగ్‌లలో నిర్వహించిన పదవి అగ్ని పరీక్షవంటిది కాని ఇతడు తన చాకచక్యంతో 1938 లో కోమింటాంగ్ వారిచేత పార్టీ ప్రెసిడియమ్‌కు ఎన్నుకోబడ్డాడు. తర్వాత చైనాను అతుకరాలా పాలించిన జాతీయ సైనిక వ్యవహారాల సంఘం ఆధ్వర్యంలోగల రాజకీయ శిక్షణ బోర్డుకు డిప్యూటీ మంత్రిఅయినాడు. కానికోమింటాంగ్‌కు కమ్యూనిస్టు పార్టీకిగల యీ అన్యోన్య సంబంధాలు కొద్ది రోజుల్లోనే తెదిసి కొట్టాయి. 1940 లో చౌ మిలిటరీ పదవిని విరమించాడు. 1941 మొదలు 44 వరకూ ఈరెండు పక్షాలు శాంతిని ప్రలాపిస్తూనే ఒండొరులపైన యుద్ధం సల్పుకొన్నవి. కాని చౌ ఎన్ లై యుద్ధకాలపు రాజధానియైన చంగ్‌కింగ్‌లోనే యుండి జపాను వారితో పోరాడుచే కమ్యూనిస్టుల ప్రధానోద్దేశమని విదేశీయులకు, చైనా మేధావులకు నచ్చచెప్పుతూ విజయవంతంగా పశ్చిమం గడుపుకున్నాడు.

### ఒక గాథ

చౌ ఎన్ లై అతి సమర్థతతో రాచే మరియొక గాథకూడ కలదు. 1931లో కేంద్ర కమ్యూనిస్టు కమిటీ సభ్యుడు కూచెంగ్ చాంగ్ పార్టీతో దూరమై పోలీసు వారి పక్షమై వారికి కమ్యూనిస్టుపార్టీ ప్రచ్ఛన్న వ్యవస్థరహస్యాలను హాన్‌కో లో తెలియచేస్తున్న సమయంలో చౌ ఎన్ లై ఆధ్వర్యంలో ఒక ముఠా వెళ్ళి కూచెంగ్ కుటుంబాన్ని, శిశువులను మరియు నౌకర్లతోసహా, గొంతు నొక్కి చంపేశారు. "లైఫ్" పత్రిక ఈఉదంతాన్ని ఆధారపత్రాలతో సహా 1954 జులై లో ప్రచురించినది.

మార్చి 1953 లో స్టాలిన్ మృత్యువుతో ప్రపంచ ఘట్టాలలోని ఒకఅధ్యాయము సమాప్తమైనది. క్రెమ్లిన్‌లోని నూతన అధికారులు ప్రపంచ ఉద్రిక్తతను సడలింపదలచారు. స్టాలిన్ తరువాత యెవరు అధికారానికి రావాలె అను సమస్యను పరిష్కరించుకొనుటకు వారికి విరామం కావలసి వచ్చినది. ఈ కారణంగానే "ఆస్ట్రియాశాంతి ఒడంబడిక", "కొరియాలో కాల్పుల విరమణ" ఒప్పందాలపైన ఆయేడే సంతకాలయినవి. కాని, ఎంతో కాలముగా ఇండో చైనాలో ఫ్రెంచ్ వారితో ఓపిరాడకుండా వియెట్ మిన్ సల్పుచుండిన పోరాటానికి, ఇదే కాలంలో చైనా తన సహాయాన్ని (వియెట్ మిన్‌కు) అధికంగా అందచేసినది. తద్వారా ఫ్రెంచివారు అధికనష్టానికి గురైనారు.

### ఇండియా ఔదార్యంవల్ల చౌకు చేకూరిన ప్రాధాన్యం

ఇండోచైనా సమస్యపైన శత్రుత్వాన్ని అధికంచేసే ఫ్రెంచ్ సైన్యాలను ఉరితీయటాలేదా సంప్రదింపులద్వారా రాజీకుదుర్చుకొనుటా అన్నవిషయంపై పాశ్చాత్యదేశాలు ఒక గడ్డు సమస్య నెదుర్కొన్నవి. కొన్నివారాలు ఈ సమస్య అపరిష్కృతంగానే ఉండిపోయింది. అమెరికాసైన్యాలు ఇండోచైనా పోరుటకు సిద్ధంగా యుండినవి. చివరకు సంప్రదింపులు జరుపాలన్న నిర్ణయంజరిగింది. కాని చైనా అందిస్తూండడం కుండా ఇండోచైనాపైన యేఒప్పందంజరిగేట్టుగాడు. ఈవిధంగా చైనా ప్రపంచ అగ్రరాజ్యాలతోసమావేశంలో పాల్గొని 19వ శతాబ్దంలోను 20వ శతాబ్దం ప్రారంభంలోను పీటీ (ఈఅగ్రరాజ్యాలమూలముగా చైనకు జరిగిన ఓటమి, పరాభవములకు ప్రతీకారం తీసికొనగలిగినది. అవి చౌఎన్ లైకిమంచిఘడియలు. చౌఎన్ లై మావో వర్గానికి పార్టీలో పలుకుబడి పెరిగినది.

మళ్ళీ చౌఎన్‌లై పోలిట్ బ్యూరోకు మార్చాడు సోవియట్ సైనికవ్యవహారాల సంఘానికి అధ్యక్షుడైనాడు శ్రీ చౌ. కొద్ది కాలంలోనే మావో నేతృత్వంక్రింద గల పోలిట్‌బ్యూరోకు ఉపాధ్యక్షుడైనాడు. 1935 నుండి తిరుగుబాటుదారులు ప్రత్యామ్నాయంగా ఏర్పరచిన ప్రభుత్వంలో విదేశాంగ మంత్రి అయినాడు.

1931 నుండి 1936 వరకు శ్రీ చౌ వివిధరూపాల్లో కార్యభారాన్ని వహించాడు. డిసెంబర్ 1936 లో జరిగిన సియన్ సంఘటన తర్వాతే చౌను రాజతంత్రజ్ఞుడుగా తన ప్రతిభను ప్రదర్శించే అవకాశం చౌఎన్‌లైకిచిక్కింది. మార్షల్ చాంగ్ హ్యూహిలాంగ్ మనుష్యులచేత మార్షల్ చాంగ్‌కై షేక్ పట్టుబడినప్పుడు ఈ అవకాశాన్ని ఆధారంగా తీసికొని, జపానుకు వ్యతిరేకంగా పోరాడుటకు కమ్యూనిస్టులతో కలిసి సంయుక్త సమాఖ్యను యేర్పరచునటులు చౌ ఎన్ లై యే చాంగ్ కై షేక్‌ను ఒప్పించాడు. ఈ సంయుక్త సమాఖ్య నిర్మాత చౌ ఎన్ లైయే అని తర్వాత 1937 లో జాతీయవాదులు అంగీకరించారు

యుద్ధకాలంలో ఇతడు నాన్‌కింగ్, చంకింగ్‌లలో నిర్వహించిన పదవి అగ్ని పరీక్షవంటిది కాని ఇతడు తన చాకచక్యంతో 1938 లో కోమింటాంగ్ వారిచేత పార్టీ ప్రెసిడియమ్‌కు ఎన్నుకోబడ్డాడు. తర్వాత చైనాను అతుకరాలా పాలించిన జాతీయ సైనిక వ్యవహారాల సంఘం ఆధ్వర్యంలోగల రాజకీయ శిక్షణ బోర్డుకు డిప్యూటీ మంత్రిఅయినాడు. కానికోమింటాంగ్‌కు కమ్యూనిస్టు పార్టీకిగల యీ అన్యోన్య సంబంధాలు కొద్ది రోజుల్లోనే తెదిసి కొట్టాయి. 1940 లో చౌ మిలిటరీ పదవిని విరమించాడు. 1941 మొదలు 44 వరకూ ఈరెండు పక్షాలు శాంతిని ప్రలాపిస్తూనే ఒండొరులపైన యుద్ధం సల్పుకొన్నవి. కాని చౌ ఎన్ లై యుద్ధకాలపు రాజధానియైన చంగ్‌కింగ్‌లోనే యుండి జపాను వారితో పోరాడుచే కమ్యూనిస్టుల ప్రధానోద్దేశమని విదేశీయులకు, చైనా మేధావులకు నచ్చచెప్పుతూ విజయవంతంగా పశ్చిమం గడుపుకున్నాడు.

### ఒక గాథ

చౌ ఎన్ లై అతి సమర్థతతో రాచే మరియొక గాథకూడ కలదు. 1931లో కేంద్ర కమ్యూనిస్టు కమిటీ సభ్యుడు కూచెంగ్ చాంగ్ పార్టీతో దూరమై పోలీసు వారి పక్షమై వారికి కమ్యూనిస్టుపార్టీ ప్రచ్ఛన్న వ్యవస్థరహస్యాలను హాన్‌కో లో తెలియచేస్తున్న సమయంలో చౌ ఎన్ లై ఆధ్వర్యంలో ఒక ముఠా వెళ్ళి కూచెంగ్ కుటుంబాన్ని, శిశువులను మరియు నౌకర్లతోసహా, గొంతు నొక్కి చంపేశారు. "లైఫ్" పత్రిక ఈఉదంతాన్ని ఆధారపత్రాలతో సహా 1954 జులై లో ప్రచురించినది.

మార్చి 1953 లో స్టాలిన్ మృత్యువుతో ప్రపంచ ఘట్టాలలోని ఒకఅధ్యాయము సమాప్తమైనది. క్రెమ్లిన్‌లోని నూతన అధికారులు ప్రపంచ ఉద్రిక్తతను సడలింపదలచారు. స్టాలిన్ తరువాత యెవరు అధికారానికి రావాలె అను సమస్యను పరిష్కరించుకొనుటకు వారికి విరామం కావలసి వచ్చినది. ఈ కారణంగానే "ఆస్ట్రియాశాంతి ఒడంబడిక", "కొరియాలో కాల్పుల విరమణ" ఒప్పందాలపైన ఆయేడే సంతకాలయినవి. కాని, ఎంతో కాలముగా ఇండో చైనాలో ఫ్రెంచ్ వారితో ఓపిరాడకుండా వియెట్ మిన్ సల్పుచుండిన పోరాటానికి, ఇదే కాలంలో చైనా తన సహాయాన్ని (వియెట్ మిన్‌కు) అధికంగా అందచేసినది. తద్వారా ఫ్రెంచివారు అధికనష్టానికి గురైనారు.

### ఇండియా ఔదార్యంవల్ల చౌకు చేకూరిన ప్రాధాన్యం

ఇండోచైనా సమస్యపైన శత్రుత్వాన్ని అధికంచేసే ఫ్రెంచ్ సైన్యాలను ఉరితీయటాలేదా సంప్రదింపులద్వారా రాజీకుదుర్చుకొనుటా అన్నవిషయంపై పాశ్చాత్యదేశాలు ఒక గడ్డు సమస్య నెదుర్కొన్నవి. కొన్నివారాలు ఈ సమస్య అపరిష్కృతంగానే ఉండిపోయింది. అమెరికాసైన్యాలు ఇండోచైనా పోరుటకు సిద్ధంగా యుండినవి. చివరకు సంప్రదింపులు జరుపాలన్న నిర్ణయంజరిగింది. కాని చైనా అందిస్తూండడం కుండా ఇండోచైనాపైన యేఒప్పందంజరిగేట్టుగాడు. ఈవిధంగా చైనా ప్రపంచ అగ్రరాజ్యాలతోసమావేశంలో పాల్గొని 19వ శతాబ్దంలోను 20వ శతాబ్దం ప్రారంభంలోను పీటీ (ఈఅగ్రరాజ్యాలమూలముగా చైనకు జరిగిన ఓటమి, పరాభవములకు ప్రతీకారం తీసికొనగలిగినది. అవి చౌఎన్ లైకిమంచిఘడియలు. చౌఎన్ లై

(4 వ పేజీ చూడుడు)

# విశ్వవిద్యాలయాలన్నింటా ఒకే బోధనాభాష

## కేంద్రం నిర్ణయం తీసుకోవాలని డా॥ బూర్గుల రామకృష్ణరావు ప్రతిపాదన

త్రివేంద్రం, ఏప్రిల్ 18

భారతదేశంలో ఉన్న విశ్వవిద్యాలయాలన్నింటా అనుసరించదగిన బోధనాభాష విషయమై కేంద్ర ప్రభుత్వం ఒకవిధానాన్ని స్పష్టపరచాలని కేరళ గవర్నర్ డా॥ బి. రామకృష్ణరావు కోరారు.

కేంద్రం తాను నిర్మించిన విధానం ప్రకారంనడవాలని రాష్ట్రాలన్నిటినీ ఆదేశించాలనికూడా ఆయనఅన్నారు. అన్ని రాష్ట్రాల్లోనూ ఉన్న యూనివర్సిటీల్లో బోధనాభాషవిషయమై ఒకే విధానం అనుసరింపబడితే తప్ప విద్యా కృషిలో సమీకృతస్థితి ఏర్పడదనీ తమ రాష్ట్రంలోని విశ్వవిద్యాలయాలలో కాక ఇతర రాష్ట్రాలలోనివిశ్వవిద్యాలయాలలో చదువదలిచిన విద్యార్థులకు కష్టాలు ఎదురుకాక తప్పదనీ డాక్టర్ రామకృష్ణరావు అన్నారు.

దక్షిణ భారత హిందీ ప్రచారసభా హిందీ పరీక్షల్లో ఉత్తీర్ణులయినవారికి సర్టిఫికెట్లను 

# విదేశాలసహాయాన్ని పొందాలనే సూచన

## శ్రీ సంజీవరెడ్డి తీవ్ర వ్యతిరేకత : బానిసత్వానికి అది దారితీయగలదని వివరణ

తిరుచునాపల్లి, ఏప్రిల్ 18

చైనా భారత దేశంపై దురాక్రమణ జరిపింది గనుక భారతదేశం అమెరికా సహాయాన్ని కోరవచ్చునని స్వతంత్రపార్టీ నాయకుడు శ్రీ రాజగోపాలాచారి చెప్పిన దానిని కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ నీలం సంజీవరెడ్డి ఖండించారు.

శ్రీ సంజీవరెడ్డి గతరాత్రి ఇక్కడొక బహిరంగ సభలో ప్రసంగిస్తూ భారత దేశం బీదదనీ తనను తాను రక్షించుకొనేటంత శక్తిలేనిదనీ భావించిరాజాజీఅలాసూచించి ఉంటారన్నారు. కాని మనం సైనిక సహాయానికి విదేశాలపై ఆధారపడటం మొదలుపెడితే ఇక బానిసలమై పోతామన్నారు.

తటస్థ విధానంవలననే మన దేశం ప్రపంచంలో గౌరవాభిమానాన్ని చూరగొంటున్నది. సింహళం, బర్మా, ఇండోనీషియా, ఐక్య అరబ్ రిపబ్లిక్ జయచామరాజఒడయర్ నిన్న ఇక్కడికి వచ్చాడు. అనుసరిస్తున్నవన్నారు.

రష్యా, చైనాలతో ఒప్పందం పెట్టుకోవాలనే కమ్యూనిస్టుల సూచనను కూడ ఆయన వ్యతిరేకించారు.

కాంగ్రెసు, కమ్యూనిస్టు పార్టీల విధానాలుబకటేనని రాజాజీ విధానాన్నికూడఆయనఖండించారు కాంగ్రెసు ప్రజాస్వామ్యంపై నమ్మకాన్ని కలిగి ఉంది. కమ్యూనిస్టులు దోపిడీతత్వాన్ని కలిగి ఉన్నారు.

బీదలకు సహాయం చేసే ఆశయంతోనే కాంగ్రెసు భూసంస్కరణల్ని అమలు జరుపుతున్నదనీ, లోగడ వాటిని సమర్థించిన రాజాజీ ఇప్పుడు వ్యతిరేకించడం శోచనీయమనీ అన్నారు.

---

### కైరోలో మైసూర్ గవర్నర్

కైరో, ఏప్రిల్ 18

ప్రెసిడెంట్ నాసర్ అతిథిగారెండు రోజుల మకాంకై మైసూర్ గవర్నర్ జయచామరాజఒడయర్ నిన్న ఇక్కడికి వచ్చాడు.


నీరు మరియు గ్యాస్ పొదుపులకు

కళింగ పైపుల

నే కోరండి. ఇవి నున్నికలోను, నాణెములోను, సమర్థతలోను ప్రఖ్యాతిగాంచినవి.

పూర్తి దక్షిణదేశమునకు డిస్ట్రిబ్యూటర్లు:

సౌత్ ఇండియా కార్పొరేషన్ (ఏజన్సీస్) ప్రయివేట్ లిమిటెడ్.,

నెం. 1 రు. రాష్ట్రపతిరోడ్, పోస్టుబాక్స్ నెం. 79. సికింద్రాబాద్-3.

గ్రామ్స్: SICAL. ఫోన్: 74591

BAHAR

రు. 1500/- ఉచితము



అమృత్‌సర్‌లో తు॥ బంగారము రు. 2-50.

యీ బంగారము సూదంటురాయిపై గీచి చూచిన అసలైన బంగారు గీట్లు చూపించును. దీనితో అన్ని విధములైన నగలు తయారు చేయవచ్చును. ఎంతో అనుభవముగల నగల వ్యాపారులు సయితము మామూలు బంగారమునకు దీనికి భేదము కనిపెట్టలేరు. యీ బంగారము ప్రఖ్యాతికి వచ్చుటకు గాను ప్రస్తుతము దీని వెల తులమునకు రు. 2-50 నిర్ణయించబడినది. పోస్టేజి అదనము. 3 తులములకు రు. 7/-, 6 తులములకు రు. 13/-, 15 తులములకు రు. 30/- గలదు. యీ బంగారము మంచిదని అనేకమంది ఉత్తరములు వ్రాసినారు. కావలసిన రుజువు పరచేయెడల రు. 1,500 బహుమతి యివ్వబడును. పూర్తి తృప్తినిచ్చును. లేని యెడల పైకము వాపసు. నేడే వ్రాయండి.

PRADHAN KARYALAYA P. B, 75 (D-11) AMRITSAR

27 వ సంయుక్త వారము

శ్రీ ప్రొడక్షన్స్ వారి

శాంతి నివాసం

(తెలుగు)

తా॥ నాగేశ్వరరావు, రాజసులోచన, రేలంగి, రమణారెడ్డి, నాగయ్య.

రీగల్ ప్రేమ్ సుందర్ పూర్ణా

హైద్రాబాదు. నల్గొండ. ఖమ్మం. విశాఖపట్నం

ఆటలు: 6-00 మరియు 9-30. (Nima)

రౌతు పిక్చర్సు వారి:

నిత్యకళ్యాణం పచ్చతోరణం

తా॥ కృష్ణకుమారి- చలం- గుమ్మడి- రమణారెడ్డి,

9 వ సంయుక్త వారం

సెలెక్టు- బొల్లారం,

మార్కండేయ-వరంగల్.

4 వ క్రిక్కిరిసిన సంయుక్త వారము

నాకిరాను

తా: నాగేశ్వరరావు, శ్రీరంజని రాజసులోచన, ఎస్. వి. రంగారావు, రేలంగి, లింగమూ,

దీపక్ ప్యారడైజ్

హైద్రాబాదు. సికింద్రాబాదు.

ఆటలు: 2-00, 5-45, 9-30 గం॥ ఆటలు: 5-45 మరియు 9-30 గం॥

(Nima) —నవయుగ రిలీజ్.


## రేడియో కార్యక్రమం

### హైద్రాబాద్-ఎ

405.4 మీ (740 కిలోసై)

ఏప్రిల్ 20 బుధ వారం

ఉ॥ 6-30 సుప్రభాత్, కార్యక్రమ వివరణ 6-40 భక్తిరంజని, 7-00 తె-వా, 7-15 పాఠాల సావిత్రీదేవి 7-45 సంగీత శిక్షణ, 8-00 ఆం-వా, 8-15 హిం-వా, 8-30 హిందూస్థానీ సంగీత పాఠం, 8-45 ప్రసార సమాప్తి.

మ॥12-30 కార్మికుల కార్యక్రమం, (విజయవాడనుండిరిలే) 1-00మహిళా సమాజం, ఈలా వుంటే బాగుండును: వంట ఇల్లు, నట్టిల్లు, సామానుకొట్టు ప్రసంగము. ఈ పాట వినండి, మాటామంతీ "అమ్మ పిలుస్తూంది" మంగళం 1-30 టి విసుబ్రహ్మణ్యశాస్త్రి 1-50 తె-వా, 2-00 శాస్త్రీయ సంగీత్ 2-10 ఉ-వా. 2-20 హైద్రాబాద్ బి వలె, 2-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానికప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 కార్యక్రమము 7-00 తె. వా, 7-15 అదాన్ ప్రదాన్, ప్రముఖ హిందీరచయితలు; జగన్నాథదాస్ రత్నాకర్, ప్రసంగము, వి. రామమూర్తి "రేడియో" 7-30 రేడియో వార్తావాహిని 7-40 విరామసంగీతం 7-45 అస్పృశ్యతా నివారణ, ప్రసంగము, బోయిబీమన్న, 7-55 డాక్యుమెంటరీ చిత్రాల సమీక్షటి. సూర్యనారాయణరావు 8-00 మద్రాస్ బి వలె 8-30 ఢిల్లీనుండి రిలే 8-50 మహమ్మద్ కుతుబ్ ఉద్దిన్: సితార్ 9-00 ఆం-వా, 9-15 ఉ-వా, 9-30 మహమ్మద్ కుతుబ్ ఉద్దీన్: సితార్ 10-00 అమీర్ ఖాన్:ఖయాల్ ఆనందకల్యాణ్ 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

### హైద్రాబాదు-బి

42.02 మీ (7140 కిలోసై)

ఉ॥ 6-30 హైద్రాబాద్ ఎ వలె, 8-45 ప్రసార సమాప్తి.

30.86 మి (9720 కిలోసై)

మ॥ 12-30 హైదరాబాద్ ఎ వలె, 2-00 టి. వి. సుబ్రహ్మణ్యశాస్త్రి 2-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

60.12మి (4990 కిలోసై)

సా॥ 6-00 హైదరాబాద్ ఎ వలె 6-15 గ్రామస్థుల కార్యక్రమం, చిలుకలు కొరికిన బసవరాజుగేయం, భూసార పరిరక్షణము, ప్రసంగము ఫిల్మ్‌గీతం, అందమైన ఆంధ్ర దేశము: గూర్చుగోదావరి, రూపకము, ప్రకటనలు, ధరలు, వాతావరణము 7-00 తె- వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమము, విశేషాలేమిటి? చేయంగల విన్నపములు 7-30 హైదరాబాద్ ఎ వలె 9-00 ఆం.వా, 9-15లలితసంగీతం (విజయవాడనుండిరిలే) 9-30 హైద్రాబాద్ ఎ వలె, 10-30 వాతావరణ సూచన ప్రసారసమాప్తి.

### విజయవాడ

357.1మి (840 కిలోసై)

ఉ॥ 6-30 శుభోదయం, 6-35వాద్యసంగీతం, 6-40 భక్తిరంజని 7-00 తె-వా, 7-15 హైద్రాబాద్ వలె 7-45 సంగీతశిక్షణ, 8-00ఆం-వా, 8-15 హిం-వా 8-30 ప్రసారసమాప్తి.

మ॥ 12-30 కార్మికులకార్యక్రమం, 1-00 మహిళా సమాజం (హైదరాబాద్‌నుండి రిలే) 1-30 వి. వి. శతకోపన్ 1-50తె-వా, 2-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానికప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు 6-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-00 తె. వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమం 7-30 రేడియో వార్తావాహిని 7-40 లలిత సంగీతం: ప్రఖ్య అంజనేయశాస్త్రి 8-00 మద్రాస్ వలె 8-30 ఢిల్లీ నుండి రిలే 8-50 వాద్యసంగీతం-శహనాయ్ (ఎ.బి). 9-00 ఆం. వా, 9-15 లలిత సంగీతం: ప్రఖ్య ఆంజనేయశాస్త్రి 9-30 వరూధిని, ప్రవరాఖ్య, కథాకాలక్షేపం, వి.వి. రమణయ్య భాగవతర్ 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

---

### స్వామి సీతారాం మహాప్రస్థాన భక్త్యంజలి సభ

వినయాశ్రమం, ఏప్రిల్ 18

స్వామి సీతారాం గడచిన అర్ధశతాబ్దంగా మాతృదేశమునకు ఆంధ్రదేశమునకు, గాంధీ మహాత్ముని ఆశయములకు దీనజనోద్ధరణ కార్యక్రమమునకు చేసిన అపారమైన సేవ సువిదితమే. వారు గతించిన 13 వ రోజున అనగా 21-4-60 గురువారం నాడు వారికి భక్త్యంజలి నిచ్చుదినంగా పరిగణించి శక్తికొలది సభలు, సమావేశములు ఏర్పాటు చేయుటకు నిశ్చయింపబడి శ్రీ కొండా వెంకట రంగారెడ్డి (ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ చీఫ్ మినిస్టరు) అధ్వర్యమున వినయాశ్రమంలో సభ జరుగును.

# నెహ్రూరాముడు, దేశదారిద్ర్యమే రావణుడు

## భారతమ్యాల నిర్మూలనకృషిలో సర్వులూ సహకరించాలని ముఖ్యమంత్రి ఉద్బోధ

(స్వ. వి.)

గుంటూరు, ఏప్రిల్ 18

"ఉపన్యాసాలుచేసే రోజులుగతించి పోయినవి. పనులుచేసిచూపించాలి. వెనుక పరాయిప్రభుత్వంమీద యుద్ధం ప్రకటించాం. ఇప్పుడుగూడా దేశంలో ప్రళయతాండవంచేస్తున్న దారిద్ర్యం మీద యుద్ధంప్రకటించాలి. ఇందులో విజయంపొందటానికి ఎవరికివారుశక్తి వంచనలేకుండా కృషిచేయాలి. నెహ్రూఅనే శ్రీ రామచంద్రమూర్తి, దారిద్ర్యంఅనే రావణాసురుని సంహరించుటకు పాటుబడుతున్నారు. ఇదిసత్కార్యం. ఈసత్కార్య నిర్వహణ విజయవంతం కావటానికి అందరూ సహకరించాలి" అని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ డి. సంజీవయ్య, గతవారంలో తమకు జరిగిన సన్మానానికి అభినందనాలుతెలియజేస్తూ ఉద్ఘాటించారు.

సభ గాంధీపార్కులో జరిగింది. ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు కార్యదర్శి శ్రీ మంతెన వెంకటరాజు సభాధ్యక్షత వహించారు. స్వర్గీయ స్వామి సీతారాం ఆత్మశాంతికి ప్రార్థనలు జరుపబడి, సంతాపసూచక తీర్మానం ఆమోదించబడటం జరిగింది.

సభాధ్యక్షులు ముఖ్యమంత్రి శ్రీ సంజీవయ్యనుగూర్చి ప్రసంగిస్తూ. వారి ధైర్యసాహసాలు అద్వితీయాలనీ, వారు స్థిరసంకల్పులనీ, అలాంటి వారి ఆధ్వర్యాన మనరాష్ట్రంబ్రహ్మాండంగా పురోగమించగలదనటంలోసందేహించనవసరంలేదనీ అన్నారు. గుంటూరు జిల్లాపట్లవారికి ఆదరణాభిమానాలు విపరీతం అన్నారు.

అనంతరం మున్సిపల్ చైర్మన్ శ్రీ ఆర్.వి. సుబ్బారావు ముఖ్యమంత్రికి మున్సిపాలిటి తరఫున సన్మాన పత్రాన్ని సమర్పించారు. తత్సందర్భంలో ఆయన మాట్లాడుగూగా, ఈనగరానికి డ్రైయినేజ్ స్కీమును ముఖ్యమంత్రి ఒక్క త్రుటిలో మంజూరుచేసి, ఈ నగరంపట్ల వారికిగల వాత్సల్యాన్ని వెల్లడించారని అన్నారు. బాలానంద కేంద్రం, ఆంధ్ర సంఘం, నాయీ బ్రాహ్మణ సంఘం, బాపూజీ హరిజన క్రైస్తవ సంఘం, ఇమ్మానియెల్ పేట హరిజన క్రైస్తవ సంఘం, ఆంధ్రప్రదేశ్ నిమ్న జాతి సంక్షేమ సంఘం, గుంటూరు స్పోర్ట్సు సంఘం, ఇత్యాది సంఘాలనేకం మంత్రిగారికి స్వాగతపత్రాలు, వినతి పత్రాలు సమర్పించినవి.

తమకు జరిగిన బ్రహ్మాండమైన పౌర సన్మానానికి ముఖ్యమంత్రి కృతజ్ఞతాపూర్వక నమస్కృతులు తెలియజేశారు. ప్రజలందరు తమ సహకార సద్భావాలను, ఆశీర్వాదాలను అందజేసి ఆ విధంగా తమకు బలసంపదలు గలుగజేయాలని, అలాంటి మహాభాగ్యం తమకు అందినానాడు తాము శేయస్సుపార్జనకంతైనాకృషిచేయగలమని అన్నారు.

ఈనాడు జరుగుచున్న నవసమాజ నిర్మాణం మహత్తరమైన కార్యక్రమమని, భారతమ్యాలు తగ్గించడమే ఈ నవసమాజ నిర్మాణం ఆశయమనీ, అందుకునిదర్శనముగారాజులు, జమీందారులను తొలగించటం జరిగిందనీ, రేపు భూస్వాముల విషయం ఏం కానున్నదో కాలమే తెలియజేస్తుందనీ, సంపద పన్ను, ఖర్చు పన్ను, మరణ సుంకం, ఈ రకమైన అనేక రకాల పన్నులువేసి ప్రభుత్వం తారతమ్యాలను తొలగిస్తున్నదనీ అంతేగాక అందరికి సుఖంగా జీవించే అవకాశాలు కలిగించటానికి ప్రభుత్వం కృషిచేస్తున్నదని, ఇవన్నీ నగ్నసత్యాలనీ, ఇవి గమనార్హాలనీ అన్నారు.

గాంధీగారే గనుక ఆనాడు లేకపోతే, ఈనాడు మాలమాదిగలను పలకరించే వారుండరనీ, ఇది సత్యసత్యమనీ, అంటరానితనానికి అర్థమేమిటనీ ముఖ్యమంత్రి ప్రశ్నించారు. కుల, మత, వర్గ, రహిత సమాజాన్ని నిర్మించటానికి జరుగుతున్న కృషిలో అందరు చేదోడు వాదోడుగా సహకరించాలనీ అన్నారు. రోజులు మారినవనీ, దాన్నిబట్టి మనం మారాలనీ, మనం మారకపోతే ప్రజలే మనలను మార్చుస్తారన్న సంగతి విస్మరించరాదనీ అని స్వర్గీయ స్వామి సీతారాంగారికి భక్త్యంజలులు సమర్పించారు శ్రీ ఎన్ వి ఎల్. నరసింహారావు వందన సమర్పణ గావించారు.

ఎ. సి. కాలేజి 74వవార్షికోత్సవం

విద్యార్థిదశ కళాశాల విడిచిపెట్టి. సంత కాలమేగాక, జీవితాంతంవరకూ విద్యార్థిదశయేఅనీ, కళాశాలలు కేవలం సారస్వత సదనాలుగా మాత్రమే గాక, వినయాన్ని, శీలాన్ని ఆర్జించటానికి దోహదం కలుగజేయగల నిలయాలుగా ప్రతిభాసించాలనీ అంతేగాక విద్య లక్షణం పరోపకార గుణాన్ని అలవరచాలనీ, అప్పుడే విద్యా ప్రయోజనం నెరవేరినట్లవుతుందనీ, శ్రీ దామోదరం సంజీవయ్య ఎ. సి. కాలేజిలో మాట్లాడుతూఅన్నారు

ఎ. సి. కళాశాల 74వవార్షికోత్సవ మహాసభలో ముఖ్యమంత్రి మాట్లాడుతూ పైవిధంగా ఉద్ఘాటించారు.

శ్రీ కె.ఎం. పర్సీస్ స్వాగతముచెప్పారు ప్రిన్సిపాల్ డాక్టర్ టి.ఎస్. పాల్స్ ముఖ్యమంత్రికి, కళాశాల రిక్రియేషన్ హాలును తెరువటానికి విచ్చేసిన శ్రీ అల్లూరి సత్యనారాయణరాజుకు కళాశాల పక్షాన స్వాగతపత్రములను సమర్పించారు. కళాశాల వార్షిక నివేదికను చదివారు.

ఈ సంస్థ 1842లో స్థాపించబడి ఈనాడు 1397 విద్యార్థినీ విద్యార్థులతో విలసిల్లుతున్నది.

ముఖ్యమంత్రి మాట్లాడుతూ, సత్సంప్రదాయాలకు, సక్రమ పరిపాలనకు, ఉపాధ్యాయులువిద్యార్థుల మధ్య సత్సంబంధాలకు ఎ. సి. కాలేజి పేరు పొందినదనీ అన్నారు.

పి. డబ్ల్యు. డి. మంత్రి శ్రీఅల్లూరి సత్యనారాయణరాజు మాట్లాడుతూ, నైతిక ప్రవర్తన ఋజువర్తన, క్రమబద్ధమయిన జీవనవిధానం- ఇవే విద్య యొక్కలక్షణాలనీచదువులుచదువటం పరీక్షలలో ఉత్తీర్ణులు కావటం కోసమే గాదనీ, విద్యాలక్ష్యం మహోన్నతమయినదని అన్నారు. పల్లికు సర్వీసు కమీషను పరీక్షా ఫలితాలు చాలా విచారకరంగా యున్నవనీ లోకజ్ఞానం సంపాదించాలనీ అన్నారు. ఈనాడు జరుగుతున్న నవసమాజ నిర్మాణానికి విద్యార్థులు ఆయత్తం కావాలనీ, అందుకు కావలసిన విద్యాబుద్ధులను అలవరుచుకొని నవసమాజ నిర్మాతలు కావాలని మంత్రి విద్యార్థులను ఉద్బోధించారు.

అనంతరం ఆయా పోటీలలో గెలుపొందిన విద్యార్థినీ, విద్యార్థులకు తదితరులకు శ్రీమతి టి. పొన్నయ్య బహుమతుల నందజేశారు.

పొదుపు ఉద్యమంలో పనిచేసి, ఎంతో మొత్తాలను వసూలుచేసిన శ్రీమతి స్వరాజ్యలక్ష్మి శ్రీ కామంచి వెంకట సుబ్బయ్యలకు, అస్పృశ్యతా నివారణోద్యమంలో అనేక విజయాలను సాధించిన ఇతరులకు ప్రభుత్వం తరఫున బహుమతులు పంచిపెట్టడమైనది.

ముఖ్యమంత్రి శ్రీ దామోదరం సంజీవయ్య కళాశాల లైబ్రరి భవనానికి శంకుస్థాపన గావించారు.

### కస్తూర్బా మహిళాభ్యుదయమండలి

ముఖ్యమంత్రి శ్రీ డి. సంజీవయ్య కస్తూరిబా మహిళాభ్యుదయ మండలి వారేర్పాటు గావించిన సన్మానానికి కృతజ్ఞత తెలియజేస్తూ, స్త్రీలు దేశకాలానుగుణంగా బిడ్డలను పెంచాలనీ, నగలుపెట్టుకొని మురిసిపోవటముగాక మన సంస్కృతిసంప్రదాయాలను అర్థం చేసికొని, వానిని పెంపొందింపజేసి దేశగౌరవ ప్రతిష్ఠలను ఉత్తమస్థాయికి తీసికొని రావాలనీ అన్నారు.

మండలికార్యదర్శిని డి. సునందమ్మ స్వాగతం చెప్పారు. శ్రీమతి కె. చక్రపాణి సభాధ్యక్షతవహించారు విద్యార్థినులునాట్యప్రదర్శనముగావించారు.

ముఖ్యమంత్రిమాట్లాడుతూ మాతృసేవను విస్మరించటం దేశాభ్యుదయ సాధనను విస్మరించటమేనని, స్త్రీ జాతికి గౌరవనీయమైన స్థానాన్ని, ప్రతిపత్తినిసమాజంలోనూ ఆయాసంస్థల్లోను గలుగ జేయాలనీ అన్నారు.

అనంతరంముఖ్యమంత్రిశ్రీచేబ్రోలు హనుమయ్య పొగాకు కంపెనీకి వెళ్ళి అచ్చటి కార్మికులనుద్బోధించి మాట్లాడారు. కార్మికశక్తి మహత్తరమైనదనీ, దేశ నిర్మాణ కార్యక్రమంలో వారి పాత్ర మహోజ్జ్వలమైనదనీ కార్మికులు యజమానుల మధ్య తగాదాలు వస్తే వానిని సంప్రదింపుల ద్వారా సుహృద్భావపూరిత వాతావరణం మధ్య పరిష్కరించుకోవాలనీ అన్నారు.

---

### రు. 50వేలు గల పోస్టల్ సంచి అదృశ్యం!

రాయిపూర్, ఏప్రిల్ 18

రు.50,000 ల ఇన్సూర్డుపార్సిల్స్ గల ఒకమెయిల్ సంచి నిన్న సాయంత్రం బొంబాయి.. మెయిలులో పోయింది.

ఈ సంచి బొంబాయిలోని కల్యాణదేవీ తపాలా కార్యాలయం నుండి ఒరిస్సాలోని కాలహండికి పంపబడుతుండగా యీ దొంగతనం జరిగింది. ఆర్. ఎం. ఎస్. ఉద్యోగబృందంవారు నాగపూర్ వరకూ ఆ సంచి ఉన్నట్లు అంగీకరించారు.

రైల్వే పోలీసులు యీ సంచి విషయమై దర్యాప్తు చేస్తున్నారు.

## రాజాజీపై హత్యా ప్రయత్నం?

### నుద్రాసు బహిరంగసభలో ఒక యువకుని అరెస్టు

మద్రాసు, ఏప్రిల్ 19

మద్రాసు ట్రిప్లికేన్ బీచ్‌లోని తిలక్ మాట్ వద్ద గత సాయంత్రం స్వతంత్ర పార్టీ నాయకుడు శ్రీమాన్ సి. రాజగోపాలాచారి ఒక బహిరంగ సభలో ఉపన్యసించడానికి వచ్చి ఉన్న సందర్భంలో ఆ సభలోనుండి ఒకయువకుడు చాకు తెరచి పట్టుకొని రాజాజీ సమీపానికి పోతుండగా పోలీసులచే అరెస్టు చేయబడ్డాడు. ఆ యువకుని పేరు వానంగముడ్ (33) అనీ మధురైజిల్లా పెరియ కుళానికి చెందినవాడనీ తెలుస్తున్నది. ఈపేరు మారుపేరని పోలీసులంటున్నారు. ఈ యువకుడు ద్రవిడ కజగానికి చెందినవాడట.

యువకుడు చాకుతీయడం, రాజాజీని సమీపించడం, పోలీసులచే అరెస్టు కావడంసభలోనివారెవ్వరూగమనించజాలనంత త్వరలో జరిగి పోయాయి ఈ సంఘటన విషయం రాజాజీకే తెలియదు. రాజాజీ మాట్లాడిన 90 నిముషాల సేపు వేదికచుట్టు పోలీసుకాపలా ఉంది. ఇలా ఆయన సమావేశాలకు ఎన్నడూ పోలీసు కాపలా లేదు.

రాజాజీ తనప్రసంగంలో "నేనింకా ఎంతకాలం బ్రతుకుతానో తెలియదు. నేనున్నా లేకపోయినా మీ రంతా దమనచర్యలకు పూనుకొంటున్న కాంగ్రెసు ప్రభుత్వమును ఎదిరించాలి" అని అన్నారు.

---

### చౌ ఎన్ లై-యునుల సంప్రదింపులు

వివరాలు వెల్లడి చేయబడలేదు

రంగూన్, ఏప్రిల్ 17

శుక్రవారంఉదయం చైనాప్రధాని చౌ ఎన్ లై ఇక్కడికి వచ్చిన తర్వాత నేడు బర్మాప్రధాని యునుతో ఆధికారిక సంప్రదింపులుజరిగాయి అయితే వీరి సంప్రదింపుల వైనం తెలియరాలేదు.

గతరాత్రి చైనా ప్రధాని గౌరవార్థం తాము యిచ్చిన విందు సందర్భంగా బర్మాప్రధాని యును మాట్లాడుతూ ఉభయ దేశాలకు ప్రయోజనకరమయిన అంశాలు మరియు అంతర్జాతీయ ప్రాముఖ్యంగల విషయాల చర్చకయి తమకు ఈ అవకాశాన్ని చౌ ఎన్ లై ఇచ్చినందుకు సంతోషాన్ని వ్యక్తంచేశారు. గత జనవరిలో బర్మాప్రధానిగా ఉన్న జనరల్ నీవిన్ చైనాతో కుదుర్చుకొన్న సరిహద్దు ఒప్పందాన్ని ప్రస్తావిస్తూరీర్ఘకాలముగా గల సరిహద్దు వివాదాల పరిష్కారం వల్లఉభయదేశాలు స్నేహసుహృద్భావ పూర్వకంగా మెలగగలుగుతాయన్నారు. శాంతియుత సహజీవనపు అయిదు సూత్రాలు ఎట్టి జటిలమయిన వివాదాలనయినా ఓరిమితో నిజాయితీతో ప్రయత్నిస్తే పరిష్కృతం చేసుకోవచ్చునని స్పష్టం చేస్తున్నాయని యును అన్నాడు.

---

### కి. శే. సర్దార్ జమలాపురం కేశవరావు కనిష్ఠపుత్రికవివాహం

ఎర్రుపాలెం, ఏప్రిల్ 18

కి. శే. సర్దార్ జమలాపురం కేశవరావుకనిష్ఠపుత్రిక చి॥ కుసుమకుమారికి ఖమ్మంతాలూకా చెర్వు మాధవరం కాపురస్తులు శ్రీ కె. భాస్కరరావు నాల్గవకుమారుడు శ్రీ అనంతరామారావుఎర్రుపాలెంలో శ్రీజమలాపురం హరగోపాలరావు గృహంలో ఏప్రిల్ 28వతేదీ తెల్లవారుజామున వివాహం ఏర్పాటైంది.

---

### గోవాతో వ్యాపారంచేసే కలకల బాయ్‌కాట్

కలకత్తా, ఏప్రిల్ 18

గోవాతో వ్యాపారం నిర్వహించే సరుకులను కొనిపోయే నౌకలను బాయ్‌కాటు చేయాలని ఆలిండియా పోర్టుఅండ్ డాక్‌వర్కర్స్ ఫెడరేషన్ నిర్ణయించింది. ఈ నిర్ణయం మే1నుండి అమలుపరచబడుతుంది.

## వాణిజ్య వ్యాపారాలు

మెసర్స్ కల్వసూర్యనారాయణ మర్చంట్ అండ్ కమీషన్ ఏజంట్
ఉస్మాన్‌గంజ్- హైద్రాబాదు
ఫోన్ నెం. 4412
హైదరాబాద్, ఏప్రిల్ 16

(పల్లా ఒక్కంటికి 120 తేర్లు)

| | |
|---|---|
| దొడ్డు బియ్యం | 57-0-0 60-8-0 |
| నెంబర్ 1 | 59-8-0 64-0-0 |
| సాంబ పా॥ | |
| కొత్తసాంబర్లు | 68-0-0 75-0-0 |
| మూకలు | 36-0-0 47-0-0 |
| వరంగల్ సాం. పా॥ | 89-0-0 90-0-0 |
| కందులు పెద్దవి కొ॥ | 52-0-0 56-0-0 |
| కందులు చిన్నవి కొ॥ | 47-0-0 50-8-0 |
| మినుములు | 52-0-0 55-0-0 |
| పెసగలు | 43-8-0 44-0-0 |
| శెనగలు | 57-0-0 66-0-0 |
| పెసళ్ళు కొ॥ | 49-0-0 56-0-0 |
| తెల్ల జొన్నలు | 47-0-0 50-0-0 |
| పచ్చ జొన్నలు | 41-0-0 43-0-0 |
| మిరపకాయలు | 190-0-0 265-0-0 |
| పసుపు | 97-0-0 100-0-0 |
| ఉల్లిగడ్డ కొ॥ | 9-0-0 11-8-0 |
| గంతపండు కొ॥ | 65-0-0 100-0-0 |
| నల్లవులువలు | 36-8-0 37-6-0 |
| తెల్లనువ్వులు | 102-0-0 125-0-0 |
| సజ్జలు | 41-0-0 44-0-0 |
| పెద్ద కందిపప్పు | 79-0-0 80-0-0 |
| చిన్న కందిపప్పు | 66-0-0 69-0-0 |
| శెనగపప్పు | 53-0-0 53-8-0 |
| పెసరపప్పు | 69-0-0 70-0-0 |
| మినుప పప్పు | 71-0-0 73-0-0 |
| ఆముదాలు | 71-0-0 71-8-0 |
| లంకపిండి | 46-0-0 47-8-0 |
| ఇలాతికాయ చి॥ | 73-0-0 75-0-0 |
| యెర్రనువ్వులు | 99-0-0 102-0-0 |
| యెర్రబొబ్బర్లు | 52-0-0 55-0-0 |

(12 శేర్ల బస్తాగుము)

| | |
|---|---|
| అల్లం | 11-0-0 11-0-0 |
| యెల్లిగడ్డ | 6-0-0 7-4-0 |
| పట్టుమూసె | 19-10-0 |
| ఆలుగడ్డ | 4-0-0 4-0-0 |

## గుజరాత్ ప్రభుత్వ ప్రధానకార్యదర్శి

### ఇతరశాఖల కార్యదర్శుల పేర్లు

బొంబాయి, ఏప్రిల్ 18

గుజరాత్ ప్రభుత్వప్రధానకార్యదర్శి గా వి. ఈశ్వరన్ ఐ.సి.ఎస్. ఉంటారని ఈతను సాధారణపరిపాలన మరియు హోంశాఖలమీద పగలరని తెలుస్తున్నది. ఆర్థిక న్యాయపరిశీలనలు, పి.డబ్ల్యు.డి స్థానిక స్వపరిపాలన ఆరోగ్య వ్యవసాయ విద్యా కార్మిక గ్రామీణాభివృద్ధి శాఖలకు వి ఎల్. గిద్వాని, ఎమ్ జి మోనాని, జి ఎల్ షేత్, హబీబుద్దీన్, ఎల్ ఆర్. దలాల్, బనేర్‌సంఘి, ఆర్ ఎన్ దేశాయి కార్యదర్శులుగా ఉంటారు. విద్యా, కార్మికశాఖలు మిగతా మిగతావన్నీ పాలిటెక్నిక్ ఇన్‌స్టిట్యూట్ భవనంలో ఉంచబడుతవి. ఇదే గుజరాత్ ప్రభుత్వ తాత్కాలిక సెక్రెటేరియట్ కాగలదు.


ప్రకటన

ఇందుమూలమున సమస్త జనులకు తెలియచేయునదేమనగా యెల్లంకి వెంకటనర్సారెడ్డి పాలమాకుల గ్రామస్థులు నాకు తెల్యకుండా అడుగకుండా నా సంతభూములు మరియు ఇల్లు ఇతరులకు అమ్మగలచున్నట్లు తెలుస్తున్నది ఒకవేళ ఎవరైనకొనిన లేక రహన్ పెట్టుకున్న తెల్ల నేరదని ఒకవేళ అట్లుచేసిన వారిపై చట్టప్రకారం చర్యతీసికోగలనని పేర్కొనుచున్నాను.

ఇట్లు

యెల్లంకి పుల్లారెడ్డి

పాలమాకుల గ్రామం,

తా॥ సిద్దిపేట, జిల్లా మెదకు.

ది హైద్రాబాద్ సెంట్రల్ సహకారసంఘ యూనియన్ లిమిటెడ్.,

గన్‌ఫౌండ్రి, హైద్రాబాద్.

ప్రకటన

ఇదివరలో హైద్రాబాద్ కోఆపరేటివ్ ట్రైనింగ్ కాలేజిలో జరిగిన పరీక్షలయందు గెలుపొందని అభ్యర్థులందరికి ఇందుమూలముగా తెలియజేయడమేమనగా, సదరు పరీక్షలు ఆఖరిపర్యాయము 1960 సం॥ జూన్ 20 వ తేదీనుండి జరుగును. ఈ పరీక్షలకు హాజరుకాదలచిన అభ్యర్థులందరు యీ క్రింద సంతకము చేసినవారికి రు. 10/- మనియార్డరునూన్నా మరియు సవిస్తరముగా నింపిన దరఖాస్తు ఫారములునూన్నా 1960 సం॥ మే 31 వ తారీఖు లోపల అందునట్లు పంపవలెను.

అభ్యర్థులు ప్యాసుకాని సబ్జెక్టులలో తిరిగి పరీక్షకు కూర్చొనుటకు యిది ఆఖరి అవకాశమని ఇందుమూలముగ గుర్తింపవలెను. 1961 సం॥ నుండి యీ పరీక్షలు నూతన సిలబస్ ప్రకారము జరుగును.

నియమిత దరఖాస్తు ఫారములు యీ క్రింద సంతకము చేసినవారికి 0-15 న. పై. సంపిన పొందగలరు. పోస్టేజి అధికము.

హైద్రాబాద్ తే॥ 16-4-1960 } సం॥ టి. యస్. పిళ్ళై, కార్యదర్శి.

నేటి రాత్రి నేటి రాత్రి

విజయా పిక్చర్స్ వారి

మహాలక్ష్మి మహిమ

(తెలుగు)

తా: నిరూపరాయ్, మన్‌హార్ దేశాయ్, ఉల్హాస్, ఎస్.ఎన్. త్రిపాఠి.

రాయల్ & చిత్రా

హైదరాబాదు, సికింద్రాబాదు.

ఆటలు: 3-15, 6-30, మరియు 9-30 ఆటలు: 6-30, 9-30.

రాయల్ యందు 18-4-60 నుండి 21-4-60 వరకు సా॥ 3-15 గం॥ ప్రత్యేక మ్యాటినీ.

(Trupix) —శ్రీ సినీ కార్పొరేషన్ విడుదల.

నేటి రాత్రి నేటి రాత్రి

స్టార్‌ల్యాండ్ ప్రొడక్షన్స్

* డాకా *

తా॥ అశోక్‌కుమార్, నిరూప్ రాయ్, ప్రాణ్, స్మృతివిశ్వాస్, బద్రిప్రసాద్.

దర్శకత్వం: నానాభాయ్‌భట్. సంగీతం: చిత్రగుప్త.

ప్యాలెస్ రాజేశ్వర్

హైద్రాబాదు. సికింద్రాబాదు.

## వెండి బంగారాల ధరలు

ముద్రాలరాఘవులుగారి చంద్రయ్య గురాగారు

హైదరాబాద్, ఏప్రిల్ 18

సిద్దంబర్ బజార్, ఫోన్ నెం: 4890

| | |
|---|---|
| బంగారం | 132-12-0 |
| ఆర్నోక్ చిప్స్ | 133-0-0 |
| నవరసు | 84-8-0 |
| వెండి తు 00కి | 220-8-0 |
| చిల్లర 1 కి | 2-4-0 |

## న్యూయార్కు పత్తి

న్యూయార్కు, ఏప్రిల్ 18

| | |
|---|---|
| పారంభము | 32 . 58 |
| ముగింపు | 32 . 55 |

22-4-60 శుక్రవారం
3-30 గం॥ విడుదల
యునిస్టార్సు వారి:
బ్యాంక్ మేనేజరు

తా: కామినికౌషల్, శేఖర్, కె. యస్. సింగ్, మిమాముంతాజ్, లేటు రాధాకృష్ణ.
దర్శకత్వం: రాఖన్.
సంగీతం: మదన్ మోహన్.
ఒకే పర్యాయము:
ప్రభాత్ హైద్రాబాద్.
అలంకార్ సికింద్రాబాద్.
—జోయ్ డిస్ట్రిబ్యూటర్స్ రిలీజ్.
(Trupix)

21-4-1960 (గురువారం) సా॥ 2-30 గం॥
గొప్ప విడుదల
వరలక్ష్మి పిక్చర్స్ వారి:
ధర్మమే జయం
(తెలుగు)

తా: రాజకుమారి, జగ్గయ్య, రేలంగి, గుమ్మడి, గిరిజ, కన్నాంబ, పద్మనాభం, పేరమణారెడ్డి, సీనాకుమారి.
దర్శకత్వం: కె. వి. నాగభూషణం.
సంగీతం: అశ్వత్థామ అండ్ హనుమంతరావు.
ఒకే పర్యాయము:
సాగర్ హైద్రాబాద్. రాజేశ్వర్ సికింద్రాబాద్. రాజరాజేశ్వరి వరంగల్.
(Trupix) (ఈస్టు ఇండియా రిలీజ్)

Edited Printed and Published by N. Narothma Reddy M. A. for the Golkonda Publications Ltd at the Gokonda Printing Press Hyderabad [A.P.]

## రాజకీయ నటుడు చౌ ఎన్ లై

(ప్రత్యేక విలేకరి తరువాయి)

స్వతంత్రంగా నిర్మాణ కార్యక్రమాల నిర్వహించుటా లేక ప్రేరేపణలేని దాడులద్వారా ఉత్పన్నమైన భయభీతులతో నుండుటాయన్న తురుపుముక్కను తీసికొనే శ్రీ చౌ న్యూఢిల్లీకి వస్తున్నాడు

1955 ఏప్రిల్ లో జరిగిన బాండుంగ్ సమావేశంలో కూడ కెనీవాలోమాదిరిగానే విజయాన్ని సాధించాడు. బాండుంగులో చేసిన వాగ్దానాలను త్రోసిపుచ్చినది వేరే విషయం.

"బాండుంగు శపథాలు"

28 ఏప్రిల్, 1955 లో బాండుంగు సమావేశ సందర్భంగా రాజకీయసంఘములో శ్రీ చౌఎన్‌లై ఈవిధంగా మాట్లాడాడు:

"మా దేశంలో తప్ప ఇతర ప్రదేశాల్లో కమ్యూనిజం వ్యాప్తికి మేము ఏ చర్యా తీసుకోము. సరిహద్దు మర్యాదల దృష్ట్యా చైనా యే ప్రాంతాన్నీ కోరదు, కోరగూడదు. మాకు నాలుగు దేశాలతో సరిహద్దు సంబంధాలు కలవు. కాని వీటిలో కొన్ని దేశాలతో సరిహద్దు రేఖలు నిర్ణయం కాలేదు. మేము ఈ విషయంలో నిర్ణయానికి సిద్ధంగా వున్నాము. కానిమేము ఈవిషయంలో నిర్ణయానికి వచ్చేముందు ఈ సరిహద్దు భాగాలు ఎవరి ప్రమేయం లేనివిగా భావిస్తూ ప్రస్తుత యథాస్థితిని మన్నించగలం. మా ప్రభుత్వంగాని, ప్రజలుగాని సరిహద్దులు దాటి ఒక అడుగైనా ముందుకు సాగడం ఉండదు. ఒకవేళ సరిహద్దులు దాటటమే సంభవిస్తే మా పొరపాటునుమేముఅంగీకరిస్తాము.

పొరుగు రాజ్యాలతో సమాన సరిహద్దుల నిర్ణయం విషయములో కేవలం శాంతియుత విధానాలనే అనుసరిస్తాం గాని మరో పంథా త్రొక్కము. ఏ పరిస్థితులలో కూడా ఇందుకు తిరుగు ఉండదు.

స్పర్ధకు కారణం

ఇండియా విషయంలో పెకింగు విధానాన్ని కొన్ని నగ్న సత్యాల దృష్ట్యా నిర్ణయించవలసి యుంటుంది. మొదటిది ఇండియా, చైనాలలో ఎవరు అధికారంలోవున్నా ఆగ్నేయ ఆసియాలో నేతృత్వం విషయంలో ఈ రెండు దేశాలకు పోటీ తప్పదు. ఆర్థికరంగంలో ప్రజాస్వామ్య భారత దేశం సాధిస్తున్న విజయాన్నిప్రశాంతతతో చైనా చూడలేకపోవుట ఈ పోటీని అధికంచేసింది. ఈ కారణంగా అంతర్జాతీయ రంగంలో వారి ప్రాధాన్యత తగ్గుటేకాకస్వదేశంలోని పాలక వర్గంకూడ కొన్ని చిక్కులు ఎదుర్కొవలసి వస్తుందని చైనా భావిస్తుంది. కమ్యూనిజంపైన ఆయా దేశాలలో నిర్బంధాలను తొలగించు ఉద్దేశంతోను వాటిని పశ్చిమకూటమితో దూరంగా వుద్దేశంతోనే ఆసియాలో కొత్తగా స్వాతంత్ర్యాన్ని సాధించిన దేశాలతో పాటుగ ఇండియాతో స్నేహవిధానాన్ని చైనా అవలంబించింది. ఈ పాలసీవల్ల వారికంత గిట్టుబాటులేనట్లు 1958-59లో ఇండియాలో జరిగిన సంఘటనలవల్ల చైనావారు తేలుకొని ఒక తీవ్ర విధానాన్ని అవలంబించవలసిన అగత్యమేర్పడ్డట్టు వారు భావిస్తున్నారు.

జాతీయసరిహద్దులెరుగని "కార్మిక అంతర్జాతీయత" పట్ల వారి ప్రగాఢ విశ్వాసాన్ని చైనా యెప్పుడూ ప్రకటిస్తూనే వుంది చైనా యొక్క ఈ ఆదర్శాన్ని చౌఎన్‌లై తూ చా తప్పకుండా పాటిస్తారు. ఈవిధంగా చైనా విస్తృతవాదాన్ని అతడు బలపరిస్తే అది కేవలం పరిస్థితుల ప్రభావమనే చెప్పాలి.

("టైమ్స్ఆఫ్ ఇండియా"లో శ్రీ ఎ ఎల్ శాస్త్రి వ్యాసం ఆధారంగా)

## ఇండోనీషియా సైన్యం ఉపప్రధాని

కొత్తఢిల్లీ, ఏప్రిల్ 18

భారత ప్రభుత్వం అతిథిగా దేశంలో పర్యటిస్తున్న ఇండోనీషియా సైన్యం ఉపప్రధాని మేజర్ జనరల్ గాటోట్ సుబ్రతో ఢిల్లీకివచ్చారు.

విమానాశ్రయంవద్ద భారత సైనిక శాఖ ఉపప్రధాని లెఫ్టినెంట్ జనరలు ఎం. ఎస్. వడారియా ఇండియాలోని ఇండోనీషియా రాయబారి జనరలు అబ్దుల్ కాదిల్ ప్రభృతులు ఆయనకు స్వాగతం ఇచ్చారు. ఓ వ సిక్కు రెజిమెంటు తాలూకు ఒక పటాలం ఆయన గౌరవార్థం వందన విన్యాసం చేసింది

సైనిక ఫిలాటెలి జనరలు కె.ఎస్. తిమ్మయ్య మేజరు జనరలు సుబ్రతోకు విందుచేశారు.

# చిత్తరంజన్ వద్ద ఉక్కు-పోత కర్మాగారం

## 1962 అంతంవరకు నిర్మాణం పూర్తి

చిత్తరంజన్, ఏప్రిల్ 18

చిత్తరంజన్ వద్ద రు.4కోట్లతోఉక్కు-పోత కర్మాగారంనిర్మించబడుతున్నది. ఈఫ్యాక్టరీలో తొలుత సాలీనా 7 వేల టన్నుల రైల్వేసామగ్రి ముఖ్యంగా రైలింజన్‌ల నిర్మాణానికి పనికివచ్చేది సిద్ధంచేయబడుతుంది. ఇది మున్ముందు ఏటా 10 వేల టన్నుల సామగ్రిని ఉత్పత్తిచేయగలదు 1962 ఆఖరువరకు ఈఫ్యాక్టరినిర్మాణం పూర్తికాగలదు.

చిత్తరంజన్‌లో రైలింజన్ల తయారీ

చిత్తరంజన్ రైలింజన్‌ల కర్మాగారంలో ఇప్పటివరకు 1110 బ్రాడ్‌గేజి రైలింజన్‌లు తయారుచేయబడినవి. వీనిలో పది సబర్బన్ ప్యాసెంజర్ బండ్లకు బనికివచ్చేవి. మిగతావి ఫ్రైట్ ఇంజన్‌లు. ఈకర్మాగారంలో సగటున నెలకు 14 రైలింజన్‌లు తయారవుతున్నాయి.

## గృహ విజ్ఞాన నిపుణుల మహాసభ

శ్రీ సయ్యిద్దీన్ ప్రారంభోపన్యాసం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 18

గృహవిజ్ఞానశాస్త్రాల విద్యార్థులు జనాభాలో వేద వర్గాల పరిస్థితులనూ, వారి సమస్యలనూ తెలుసుకుని, ఆ పరిస్థితులను చక్కబరిచేందుకు కంకణం కట్టుకుని కృషి చేయాలని యీవాళ ఇక్కడ గృహ విజ్ఞాన మహాసభకు కేంద్ర విద్యా మంత్రిత్వ శాఖ కార్యదర్శి, శ్రీ కె. జి. సయ్యిద్దీన్ ప్రారంభోత్సవం జరుపుతూ ఉద్బోధించారు. ఈమహాసభను కేంద్రవిద్యామంత్రిత్వ శాఖ, భారతదేశంలోని అమెరికాసాంకేతికసహకారసంస్థ ఉమ్మడిగాఏర్పాటు చేశాయి.

సాంకేతిక సహకార సంస్థ గృహ విజ్ఞాన ప్రాజెక్టుక్రింద యీ రంగంలో 1955 నుంచి ఎంత కృషి సాగిందో సమీక్షించి, భవిష్యదవసరాల కనుగుణ్యంగా కార్యక్రమాలనురూపొందించుకునేందుకుగాను యీ మహాసభ ఏర్పాటు చేయబడింది.

గత అయిదేళ్లలోనూ ఈ ప్రాజెక్టు క్రింద కృషి సంతృప్తికరంగానే సాగిందని శ్రీ సయ్యిద్దీన్ చెప్పారు. భారతదేశంలో పరిస్థితులను గురించి ప్రస్తావిస్తూ సమస్యలను పరిష్కరించడంలో భారతీయ గృహ విజ్ఞాన వేత్తలపై గురుతర బాధ్యతలున్నాయన్నారు శ్రీ సయ్యిద్దీన్.

పోస్టుగ్రాడ్యుయేట్ దశలో బోధన, పరిశోధనలు సాగించడంవంటి నిర్దిష్టమైన కార్యక్రమాలకు విదేశ సహాయం అవసరమేఅయినా మొత్తం మీద బాధ్యతను భారత జాతీయులే స్వీకరించాలని విద్యా మంత్రిత్వ శాఖ కార్యదర్శి చెప్పారు.

స్థూలంగా భారత విద్యా విధాన లక్ష్యాలకూ, గృహ విజ్ఞాన బోధనా పద్ధతులకూమధ్య సమస్యయంవుందేట్లు చూడాలనికూడా ఆయన చెప్పారు.

భారత దేశంలో తగు పంథాలు గృహవిజ్ఞాన విద్యావిధానాన్నివ్యవస్థీకరించడంలో సహాయపడి నందుకుగాను శ్రీ సయ్యిద్దీన్ సాంకేతిక సహకార సంస్థ అధికారులకు ధన్యవాదాలు తెలియజేశారు.

## హరిజన, గిరిజన వెనుకబడిన తరగతులసంఘం

గంభీరావుపేటలో స్థాపన

గంభీరావుపేట, ఏప్రిల్ 18

సిరిసిల్లా తాలూకా కరీంనగరంజిల్లాలోని గంభీరావుపేటలో హరిజన, గిరిజన వెనుకబడినతరగతుల సమావేశము శ్రీ కె.నారాయణరావుగారుప్రధాన కార్యదర్శి వెనుకబడిన తరగతులసంఘ అధ్యక్షతన ఈమధ్యజరిగెను. ఇట్టిసభకు అధికసంఖ్యలో హరిజనులు. గిరిజనులు వెనుకబడిన తరగతులవారు హాజరైరి. ఈక్రిందివారు క్రొత్త సంవత్సరానికి ఎన్నుకోబడిరి.

కె. నారాయణరావు అధ్యక్షుడు, కామరెడ్డిబాలగౌడు, వేశాలనర్సయ్య జీడిబాలయ్య, కర్రొల్లబాలయ్య ఉపాధ్యక్షులు. మంద రాందాసు ప్రధాన కార్యదర్శి, దమ్మన్నపేట బాలగౌడు సంయుక్తకార్యదర్శి.

కార్యకారిణి సంఘసభ్యులు:-

వీరబోయిన బాలయ్య, వేకర్తి రాజయ్య, వెంకటగౌడు, పెద్దబోయిన గాలయ్య, గూడెపు వెంటయ్య, ఎర్రొల్ల రామయ్య. ఎనరండి లత్కయ్య, దోన చిన్న రాజయ్య, శిరిగాదఎల్లయ్య, మేర పెద్ద వెంకయ్య, చింతకింది లత్కయ్య, మంగళ రాజయ్య, దండబోయిన రాజయ్య.

ఈ సందర్భములో శ్రీ కె. నారాయణ రావుగారు, హరిజనోద్ధరణకు మరియు వెనుకబడిన తరగతుల అభివృద్ధికై ప్రభుత్వము చేయుచున్న సహాయమును కొనియాడుచు హరిజనులు మరియు వెనుకబడిన తరగతులవారు ఐకమత్యముతోయుండి సంఘములోని దురాచారములను అతివేగిరముగా తొలగించుటకు కృషి చేయుచు నిరక్షరాస్యతను నిర్మూలించి ఆర్థిక పరిస్థితిని సరిదిద్దుకొని మంచి పౌరులుగా మారి దేశమునుండి అంటరాని తనమును నిర్మూలించి వర్గరహిత సమాజమును స్థాపించి భారతదేశమందు ముందంజ వేయవలెనని కోరిరి. మహాత్మ గాంధి గారు యిచ్చిన యీ ప్రజాతంత్రమును అతిజాగరూకతతో కాపాడి హరిజనోద్ధరణకు గ్రామ ప్రజలందరు పాటుపడవలెనని ఉద్బోధించిరి.

ప్రధాన కార్యదర్శి శ్రీ మంద రాందాసుగారు ఉపన్యసించుచు ఈ గ్రామ హరిజనులకు ప్రస్తుతము ఉండుటకు యిండ్లు మరియు నీరుత్రాగుటకు బావులు లేవని ఇందుకు ప్రభుత్వము సహాయము చేయాలని కోరిరి.

శ్రీ మంద రాందాసుగారు హరిజన, గిరిజన మరియు వెనుకబడిన తరగతులవారుఐకమత్యముగానుండి గ్రామ సమస్యలను గట్టి సంకల్పముతో ఎదుర్కొన వలయునని నుడివిరి.

తర్వాత ఉపాధ్యాయులు శ్రీ కామరెడ్డి బాలగౌడుగారు, సంయుక్త కార్యదర్శి శ్రీ దమ్మన్నపేట బాలగౌడుగారు, వీరబోయిన బాలయ్యగారు, మరియు హరిజన నాయకుడు దాసరి రాజయ్యగార్లు ఈ వర్గాల ఇతర సమస్యలపై ఉపన్యసించుచువీరి ఆర్థిక సామాజిక, తదితర సమస్యలపై ప్రభుత్వము వారు తగు శ్రద్ధ తీసుకొని ప్రజలను ఉద్ధరించవలెనని కోరిరి.

## సెంట్రల్ కౌన్సిల్ ఆఫ్ సంస్కృత ఎజుకేషన్ సమావేశం

హైద్రాబాదు, ఏప్రిల్ 18

సెంట్రల్ కౌన్సిల్ ఆఫ్ సంస్కృత్ ఎజ్యుకేషన్ హైద్రాబాదు గవర్నింగు బాడి అత్యవసర సమావేశము శ్రీ నరసింహయ్యంగార్ అధ్యక్షతన జరిగినది.

ఈ సమావేశమునకు కౌన్సిల్ స్థాపకులగు శ్రీ సౌందరరాజయ్యంగారిని అత్యవసర పరిస్థితి లదృష్ట్యా ఆహ్వానించియుండిరి. స్పెషలుగా కౌన్సిల్ ఆధ్వర్యములో నిర్వహింపబడుచున్న పాఠశాలల ఉపాధ్యాయులకు జీతములు ఇవ్వబడకుండాఉన్నందునమిక్కిలిబాధలకుగురికావల్సి వస్తున్నదని ఇట్టిడబ్బు సుమారు 90 వేల రూపాయలదాకాఉన్నదనిచర్చలసందర్భంలో తెలుపబడినది.

అతిముఖ్యములైన ఈ ఆర్థికపరిస్థితులను పరిష్కరించుటకు తగు సూచనలిచ్చుటకు శ్రీసౌందరరాజయ్యంగారి తోకూడిన ఒక సబ్ కమిటి వేయబడినది. ఈసమావేశంలో శ్రీ ముండుపై రామానుజాచార్యులు వైదిక కళాశాలసెక్రటరీ వరంగల్ పాల్గొన్నారు. భవిష్యత్తులో నిర్వహించవలసినకార్యభారము కౌన్సిల్ యొక్కరీ ఆర్గనైజేషన్ దృష్ట్యా ఎక్జిక్యూటివ్ జనరల్ కాకినాడసమావేశము ఈనెల 25వ తేదీన సికింద్రాబాదులోని అమీరాపేట స్వామివారి దేవాలయములో యేర్పాటుచేయబడినది. ఈసమావేశంనకు కౌన్సిల్ అన్నిపాఠశాలల ప్రతినిధులను ఆహ్వానించుచున్నారని తెలియుచున్నది.

# పిఠాపురంనుండి అసెంబ్లీకి ప్రజాపార్టీ అభ్యర్థి ఎన్నిక

## శ్రీ పేకేటి తమ్మిరాజు గెల్పు

హైదరాబాద్, ఏప్రిల్ 18

స్వర్గీయ వాడేవు గోపాలకృష్ణగారి స్మృతివలన తూర్పు గోదావరిజిల్లా పిఠాపురం నియోజకవర్గంనుండి రాష్ట్రశాసనసభకు జరిగిన ఉపఎన్నికలో ప్రజాపార్టీ అభ్యర్థి శ్రీ పేకేటి తమ్మిరాజు, కాంగ్రెసు అభ్యర్థి డా॥ తణిశెట్ల సత్యనారాయణ మూర్తిని 1500 ఓట్ల మెజారిటితో ఓడించారు.

శ్రీ పేకేటి తమ్మిరాజుకు 19257 ఓట్లు రాగా, ప్రత్యర్థి డా॥ సత్యనారాయణ మూర్తికి 17752 ఓట్లు వచ్చినవి. మూడో అభ్యర్థి శ్రీ సాకా సూర్యచంద్రరావు (హరిజన స్వతంత్రుడు) నామినేషన్లు ఉపసంహరణ గడువు దాటిన తరువాత పోటీనుండి విరమించుకొన్నారు. అయినా ఆయన పేరుకూడ బ్యాలెట్ పెట్టెలు ఉంచారు. అతనికి ఎన్ని ఓట్లువచ్చినదీ తెలియలేదు.

1955 లో ఆంధ్రలో ఏర్పడిన ఐక్య కాంగ్రెసు ఫ్రంటులో సభ్యుడుగాఉండిన వాడేవు గోపాలకృష్ణ (ప్రజాపార్టీ) ఆంధ్రప్రదేశ్ ఏర్పడిన తర్వాత ఫ్రంటు చిలిపోయినా కాంగ్రెసు పక్షంలోనే ఉంటూవచ్చారు. అయితే శాసనసభ వెలుపల ప్రజాపార్టీ సభ్యుడుగా వ్యవహరించేవారు.

శ్రీ పేకేటి తమ్మిరాజు తరపున పనిచేయడానికి శ్రీ తెన్నేటి విశ్వనాధం శాసనసభాధ్యక్షుడు పదవికి రాజీనామాయిచ్చి పిఠాపురం వచ్చారు. ఇంకా శ్రీయుతులు చెలికాని భావనరావు, మాడభూషి భావనాచార్యులు, తుమ్మల సత్యానందం, వై. వి. భద్రం ప్రభృతులు ఆయన తరపున తీవ్రంగా పనిచేశారు.

శ్రీ తమ్మిరాజును అభినందిస్తూ శ్రీయుతులు తెన్నేటి విశ్వనాధం, డా॥ ఎ. బి. నాగేశ్వరరావు (రాజమండ్రి), ఎస్. కె. వి. కృష్ణావతారం (ఏలూరు), పైడా వెంకట నారాయణ (కాకినాడ) ప్రభృతులు టెలిగ్రాంలిచ్చారు.

## కాగితం సరఫరా పరిస్థితిలో అభివృద్ధి

రాజ్యసభలో కేంద్ర వాణిజ్య పరిశ్రమలఉపమంత్రివెల్లడి

న్యూఢిల్లీ, ఏప్రిల్ 18

ప్రభుత్వం తీసుకున్న చర్యల ఫలితంగా కాగితం సరఫరా పరిస్థితి మెరుగయి వున్నకాలు. పాఠ్య గ్రంథాలు పరిచురించే పరిచురణకర్తలకు కాగితం లభ్యం కాగలదు. కాగితం పంపిణీని ప్రభుత్వం నిర్వహించడం లేదు. ఐతే కాగితం వుత్పత్తిదార్లు 1957 సంవత్సరపు కొనుగోళ్ల స్థాయి ప్రకారము కాగితాన్ని సరఫరా చేయడానికి అంగీకరించారు. కాగితం పరిశ్రమకు సంబంధించిన విషయాలన్నింటిని ప్రభుత్వం టారిఫ్ కమిషనుకు నివేదించడం, ఆకస్మికమ వివిధ రకాల కాగితాలకు సరసమయిన ధరలను సిఫార్సు చేస్తూ నివేదికపంపడం జరిగాయి. ఆ సిఫారుసులనుప్రభుత్వం గతడిసెంబరులో ఆమోదించి కొత్తధరలను 1960 మొదటినుంచీ అమలులోకితెచ్చింది. ఇదిగాక, ప్రభుత్వ వాణిజ్యసంస్థత్వరలోనే 25,000 టలన్ను కాగితాన్ని దిగుమతి చేయగలదు. అవసరమైతేఅంతకంటే ఎక్కువమొత్తాన్ని దిగుమతిచేస్తుంది. కేంద్ర వాణిజ్య పరిశ్రమల ఉపమంత్రి శ్రీ సతీష్ చంద్ర యివాళ రాజ్యసభలో శ్రీ జుగుల్ కిషోర్ ప్రశ్నకుఇచ్చినసమాధానంలో పైసమాచారాన్ని తెలియజేశారు.

పారిశ్రామిక వాడలు

1960 జనవరి 1వ తేదీన దేశంలో 34 పారిశ్రామికవాడలు ఏర్పడి పని చేస్తున్నాయి. వాటిలో నెలకొల్పబడిన ఫ్యాక్టరీలసంఖ్య 492.

రాష్ట్రాల వారీ వివరాలివి:- మద్రాసు- 6. కేరళ, బొంబాయి- అయిదేసి బీహారు-నాలుగు: పశ్చిమ బెంగాలు, ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్, ఆంధ్రప్రదేశ్, రెండేసి. అస్సాం, మైసూరు, ఒరిస్సా, రాజస్థాన్, పంజాబు, ఢిల్లీప్రాంతం-ఒక్కొక్కటి. వీటిలో రెండు పారిశ్రామికవాడలు సమాజాభివృద్ధి బ్లాకులలోనూ నాలుగువాడలు నమూనా ప్రాజెక్టు ప్రాంతాలలోనూవున్నాయి.

ఈవాళ రాజ్యసభలో శ్రీ ఎం. సి. భార్గవా అడిగిన ప్రశ్నకు సమాధానం చెబుతూ కేంద్రవాణిజ్య పారిశ్రామిక శాఖ ఉపమంత్రి శ్రీ సతీష్ చంద్ర పై సమాచారం తెలియజేశారు.

## ఎ.పి.సి.సి. కార్యవర్గ సమావేశం

మే 2, 3 తేదీలలో

హైద్రాబాద్, ఏప్రిల్ 18

మే 2వ తేదీ ఉదయం 9-30 గంటలకు ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటి కార్యవర్గ సమావేశం, అదేరోజు సాయంత్రం 5-30 గంటలకు జనరల్ బాడి సమావేశం గాంధీ భవన్‌లోని ప్రకాశంహాలులో జరుగుతవి

మే 2వ తేదీ ఉదయం 8-30 గంటలకు ప్రకాశంహాలులోజిల్లా కాంగ్రెస్ కమిటీల అధ్యక్ష కార్యదర్శుల సమావేశం జరుగుతుంది.

ప్రకటన

తేది 17-4-60,

సమస్తజనులకు ఇందు మూలమున తెలియచేయునదేమనగా నా యొక్క క్లయింట్లు (1) దేవచంద్ శివులాల్ మరియు (2) కిషన్ కాంజీగార్లు వరపక్క రెండు అంతస్తుల బంగ్లా మరియు మడిగెలు నం॥ 5-8-834, 834/1 నుండి 834/5 వరకు శంకరబాగు గోపాల్ మహల్ హైద్రాబాద్‌లో శ్రీ కలకుంట్ల మాధవరావు తండ్రి కిషన్ రావు యొక్క శుద్ధ స్వాధీనములోనున్న వాటిని విక్రయం చేసుకొనుటకు అగ్రిమెంటు చేసియున్నారు. కాబట్టి ఇట్టి చిరాస్తిలో ఎవరికైన యెట్టి హక్కులు వుండినచో వాటికి సంబంధించిన పత్రములతో నా ఆఫీసుకు 24 గంటలలో వచ్చి పరిష్కారము చేసుకోగలరు. తదుపరి జాబితా ప్రకారము సెల్ డీడును రిజిస్ట్రి చేసుకొనబడును.

గురునాధరావు నాయక్
అడ్వొకేటు
బడిచావుడి వెనుక
రాంకోట్, సుల్తాన్ బజార్
హైద్రాబాద్.

సెంట్రల్ ఎక్సైజ్
హైద్రాబాద్ (దక్కన్)

గమనిక

భారతదేశములో తయారు చేయబడు వివిధ వర్తకపు సరుకులపైన భారతప్రభుత్వముచే ఎక్సైజ్ డ్యూటీలు వసూలు చేయబడుచున్నవి. ఆంధ్ర ప్రదేశ్‌లో ఈ డ్యూటీ వసూలు చేయబడు వర్తకపు సరుకులు ముఖ్యముగా పొగాకు, పొగచుట్టలు, సబ్బులు, గుడ్డలు, అగ్గిపుల్లలు, పంచదార మరియు నిత్యవసరములోనేని వెజిటబుల్ ఆయిల్స్ ఈ సరుకులు ఎక్సైజ్ డ్యూటీ చెల్లింపకుండా వినియోగపరచుటకు వీలు లేదు. పొగాకు మరియు పొగాకు చేతయారు చేయబడు సరుకుల విషయములలో ఉత్పత్తి సమయమందు ప్రతి దశలోను అధికారము తెలుపుటచే చేయబడుచున్నది. డ్యూటీ చెల్లించకుండా పైవస్తువులను దొంగతనముగా ఎగుమతి లేక దిగుమతి చేయుట ఎక్కువ ద్రవ్య నష్టమునకు కారణమగును. కనుక ఈ సంఘ విద్రోహ చర్యలను అణచుటయందు ప్రజల సహకారము కోరబడుచున్నది. చట్ట విరుద్ధమైన ఉత్పత్తి తయారీ లేక రవాణా చేయుటలో ఎవరైనను సరియైన సమాచారము పొంది యున్నచో అట్టి దానిని మీసమీపములోనున్న సెంట్రల్ ఎక్సైజు ఆఫీసరుకు అందచేయవలెను. ఇట్టి సమాచారము వల్ల నిషేధింపబడినసరుకులను పట్టుకొనుట సంభవించినచో ఈ సమాచారమిచ్చినవారుతగురీతిగా బహూకరింపబడుదురు. సమాచారమందజేసినవారి పేరు రహస్యముగా ఉంచబడును

సం॥ బి. సెన్
కలెక్టరు.
DA-482 (1)/60.

# పన్నుల ప్రతిపాదనల్లో కొన్ని సర్దుబాట్లు

## బుధవారంనాడు తాము చేయనున్నట్టు ఆర్థిక మంత్రి ప్రకటన

కొత్తఢిల్లీ, ఏప్రిల్ 18

రెవెన్యూ ఆదాయంలో లోటు రాని విధంగా తమ పన్నుల ప్రతిపాదనలలో కొన్ని సర్దుబాట్లు చేయనున్నట్టు కేంద్ర ఆర్థికమంత్రి మొరార్జీదేశాయి నేడు లోకసభలో ప్రకటించారు.

శ్రీ దేశాయి ప్రతిపాదించిన ఫైనాన్స్ బిల్లు బుధవారం నాడు పరిశీలనకు రాగలదు. ఆనాడు తాము చేయబోవు సర్దుబాట్లు వెల్లడించగలరు. ఆర్థిక మంత్రాంగపు డిమాండ్లపై చర్చను ముగింపచేస్తూ శ్రీ దేశాయి పైవిధముగా తెలిపారు. వీరి డిమాండ్లు నేడు సభ ఆమోదించినది. అణుశక్తి కమిషన్ పార్లమెంటరీ వ్యవహారాల డిమాండ్లు గూడా తగు వ్యవధి లేనందున చర్చింపకుండా లోకసభ ఆమోదించినది.

వర్తమాన ఆర్థిక సంవత్సరానికై ప్రభుత్వ సిబ్బంది నిమిత్తం ధన సేకరణ బిల్లును నేడు లోకసభలో ఆర్థిక మంత్రి ప్రతిపాదించారు. ఇది 1960-61 ఆర్థిక సంవత్సరంలో ప్రభుత్వోద్యోగులకై రు. 7758756 వేల ఖర్చు చేయడానికి అనుమతిస్తున్నది.

## ఖిషుకుల ఊరేగింపు

హైద్రాబాద్, ఏప్రిల్ 18

నగర వీధుల్లో విచ్చుమెత్తులొనే గ్రుడ్డి, కుంటివారు, ముదురులు, వికలాంగులు దాదాపు వెయ్యిమంది నేడు సాంఘికసంక్షేమమంత్రిణి మాసూమా బేగం ఆఫీసుకు ఊరేగింపు రూపంలో వెళ్ళారు. కాని సాంఘిక సంక్షేమ మంత్రిణి వీరు వెళ్ళినసమయంలోలేదు. ఖిషుకులు తమకు పునరావాసాన్ని కల్పించవలసినదిగా ప్రభుత్వాన్ని కోరారు.

ది హైద్రాబాద్ సెంట్రల్ సహకారసంఘయూనియన్ లిమిటెడ్.,
గన్‌ఫౌండ్రి, హైద్రాబాద్.

ప్రకటన

సెంట్రల్ సహకారబ్యాంకుల ప్రెసిడెంట్లకు మరియు ఇతర సహకార సంస్థలకు ఇందుమూలముగా తెలుపునదేమనగా జూనియర్ సహకార ఉద్యోగస్తుల శిక్షణకొరకు తదుపరి సమావేశములో ఆపరేటివ్ ట్రైనింగ్ కాలేజి, గన్‌ఫౌండ్రి, హైద్రాబాద్ యందు 1960 సం॥ జులై 1వ తేదీనుండి ప్రారంభమగును. శిక్షణకొరకు పంపు అభ్యర్థుల దరఖాస్తులు సహకారసంస్థలచే యీ క్రింద సంతకము చేసినవారికి 1960 సం॥ మే 31వ తేదీనగానీ లేక అంతకుముందుగానీ అందునట్లు పంపవలెను. ఇందులో ప్రవేశరుసుముక్రింద రు. 10/- లుకూడ పంపవలెను.

ట్రైనింగ్ కాలేజిలో ప్రవేశముకొరకు కావలసిన విద్యా యోగ్యత మెట్రిక్యులేషన్ కనిష్ఠమైనది. అయినప్పటికిని సహకార సంస్థలలో వరుసగా 3 సంవత్సరములు సేవచేసియున్న అభ్యర్థుల విషయములో యీ నియమము సడలింపబడును.

నియమిత దరఖాస్తు ఫారములు యీ క్రింద సంతకముచేసిన వారినుండి 0-15 న. పై. పంపిన పొందగలరు. పోస్టేజి అధికము.

హైద్రాబాద్ తే. 16-4-1960 } సం॥ టి. యస్. పిళ్ళై, కార్యదర్శి.

IN THE HIGH COURT OF JUDICATURE OF ANDHRA PRADESH: HYDERABAD.

R. C. No 25 of 1958

In the matter of confirmation of the orders of the District Judge, Nalagonda under the Indian Divorce Act

Between:-
V. G. Manohar Rao ... ... ... Petitioner
and
V. G. Samadanam
V. Devavaram ... ... ... Respondents

Take notice that the above mentioned referred case No. 25 of 1958 will come up for confirmation nnder the Indian Diverce Act before the Hon'ble High conrt on 22nd April 1960 at 10-45 A.M. and you should appear either inperson or through an advocate on the afore mentioned date failing which the matter will be heard and determined exparte.

this notis issued asper the orders ofthe Hom'ble High court dated 11-2-1960.

Hyderabad
Dated/18-4-1960.

K. F. BABA
Advocate for petitioner.

22-4-1960 (శుక్రవారం) గొప్ప విడుదల
గోయల్ సినీ కార్పొరేషన్ వారి:
నయీరాహెం

తా॥ అశోక్‌కుమార్, గీతాబాలి, నాజిర్ హుసేన్, అనూప్‌కుమార్, సుభాషిణి, లేట్ రాధాకిషన్.
దర్శకత్వం: బ్రిజ్ సాధనా.
సంగీతం: రవి.
ఒకే పర్యాయము:
రాయల్ హైద్రాబాదు.
మినర్వా సికింద్రాబాదు.
(Trupix) —శ్రీ సినీకార్పొరేషన్ రిలీజ్.